# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 207, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) మంగళవారం - 08 - అక్టోబర్ - 2024


## పీఎం యశస్వికి దరఖాస్తుల ఆహ్వానం

బీఎస్సీ నర్సింగ్ ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల ఆహ్వానం

స్కాలర్‌షిప్‌ల కోసం బీసీ, ఈబీసీ విద్యార్థుల నుంచి దరఖాస్తులు




తిరుమల అన్న ప్రసాదంలో జెర్రీ దుమారం..

## దుష్ప్రచారమంటున్న టీటీడీ

జెర్రీ వచ్చిందని సదరు భక్తుడు పేర్కొనటం ఆశ్చర్యకరంగా ఉంది

భక్తులెవరూ ఇలాంటి ప్రచారాలను నమ్మవద్దని టీటీడీ విజ్ఞప్తి




హర్యానా సీఎంగా కుమారి సెల్జా?..

## భూపిందర్ హుడా ఏమన్నారంటే..

మనది ప్రజాస్వామ్యం. ముఖ్యమంత్రి ఎవరైనా కావచ్చు.

దేశంలో బీజేపీ హవా క్రమంగా తగ్గిపోతున్నది




## మూసీ నిర్వాసితుల జీవనోపాధికి ప్రత్యేక కమిటీ



- చైర్మన్‌గా సెర్ప్ సీఈవో, వైస్ చైర్మన్‌గా జీహెచ్‌ఎంసీ కమిషనర్
- కమిటీలో మరో 12 మంది సభ్యులు..
- మూసీ నది నిర్వాసితుల జీవనోపాధి దెబ్బతినకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడం ఈ కమిటీ బాధ్యత.. మిగతా 2లో..

## జమ్మూ కశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్

# కాంగ్రెస్ కూటమి వైపే మొగ్గు!

### జమ్మూకశ్మీర్‌లో బీజేపీ పరిస్థితి ఏంటి.. సంచలన సర్వే రిపోర్ట్..




జమ్మూ కశ్మీర్: జమ్మూ కశ్మీర్కు స్వయం ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370 రద్దు, రాష్ట్ర హెుదా తొలగింపు తర్వాత తొలిసారిగా జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలపై దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. మూడు విడతలలో ముగిసిన ఈ ఎన్నికల ఫలితాలు అక్టోబర్ 8న వెలువడనున్నాయి. జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలపై పీపుల్స్ పల్స్ రీసెర్చ్ సంస్థ సర్వే నిర్వహించింది. క్షేత్రస్థాయిలో పర్యటించిన సంస్థ బృందం ఎన్నికల ఫలితాలపైనే కాకుండా కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలపై కూడా రాష్ట్ర ప్రజల అభిప్రాయాలని సేకరించింది. సర్వే అంచనాల ప్రకారం ఈ ఎన్నికల్లో ఏ పార్టీ కూడా సొంతంగా మ్యాజిక్ ఫిగర్ 46 స్థానాలు పొందే అవకాశాలు లేవు. అయితే జమ్మూ కశ్మీర్లో కలిసి పోటీ చేసిన నేషనల్ కాన్ఫిరెన్స్-కాంగ్రెస్ పార్టీలకు వచ్చే సీట్లతో ఆ కూటమి ప్రభుత్వం ఏర్పాటుచేసే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో జేకేఎన్సీ-కాంగ్రెస్ కూటమి 46-50 స్థానాలు, బీజేపీ 23-27 స్థానాలు, జేకేపీడీపీ 7-11 స్థానాలు, ఏఐపీ 0-1, ఇతరులు 4-5 స్థానాలు గెలిచే అవకాశాలున్నట్లు సర్వేలో తేలింది. జేకేఎన్సీ-కాంగ్రెస్ కూటమిలో జేకేఎన్ఎస్ 33-35, మిగతా 2లో..

తెలంగాణ సర్కార్

తాజా ఆర్డినెన్స్‌కు గెజిట్ విడుదల ..

## హైడ్రాకు మరింత బలం




- బల్దియా చట్టంలో మార్పులు చేసిన సర్కార్
- ప్రభుత్వ ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం, గెజిట్ నోటిఫికేషన్ విడుదల
- హైడ్రాకి చట్టబద్ద అధికారాలకు ప్రభుత్వ నిర్ణయం

## బూటకపు హామీలు

# ఇచ్చిన కాంగ్రెస్

- రుణమాఫీకి తెలంగాణ రైతుల ఎదురుచూపు
- కాంగ్రెసను 'అర్బన్ నక్సల్స్ ముఠా' నడుపుతోంది
- కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతులకు, ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఉద్దేశించిన సొమ్ములో అవినీతికి పాల్పడుతున్నాయి
- మహారాష్ట్రలో ప్రధాని మోదీ విమర్శ



ముంబై : తెలంగాణలో రైతులకు రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ బూటకపు హామీ ఇచ్చిందని, ఈనాటికీ అక్కడ రైతులు రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్నారని ప్రధాని మోదీ అన్నారు. కర్ణాటకలో బీజేపీ హయాంలో చేపట్టిన నీటిపారుదల పథకాలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని ఆరోపించారు. మహారాష్ట్రలోని వాషిం జిల్లాలో వ్యవసాయ, పశుసంవర్థక శాఖకు సంబంధించి రూ.23,300కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రారంభించారు. మిగతా 2లో..



## వాలంటీర్లకు భారీ గుడ్ న్యూస్..!

- కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి నాలుగు నెలల్లోనే పలు కీలక నిర్ణయాలు
- ఎన్నికల సమయంలో ఇచ్చిన మరో వాగ్దానాన్ని అమలు చేయడానికి ప్రణాళికలు
- ఈ నెల 10వ తేదీన ఏపీ కేబినెట్ సమావేశం మిగతా 2లో..

## ప్రజల ఆస్తి తగ్గుతుంటే..

# మీ ఆస్తులెలా పెరిగాయి?

- రాష్ట్ర ప్రభుత్వం ఏ మంచి కార్యక్రమం చేపట్టినా అడ్డుపడుతున్నారు
- బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్ మండిపాటు
- వారి ఫామ్‌హౌస్‌ల కోసం మూసీ వాసులను కవచంగా వాడుకుంటున్నారు..
- మూసీ నిర్వాసితులను అనాథలను చేయం.. అండగా ఉంటాం..వారికి అంబర్‌పేట పోలీస్ అకాడమీ, మలక్‌పేట రేస్‌కోర్స్ స్థలాల్లో ఇళ్లు కట్టిస్తాం



హైదరాబాద్): రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మంచి చేసేందుకు ఏ కార్యక్రమం చేపట్టినా కొందరు కాలకేయ ముఠాలా అడ్డుపడుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. వాళ్లు గత పదేళ్లలో వందల ఎకరాల్లో ఫామ్‌హౌస్‌లు నిర్మించుకుంటే.. నిరుపేద ప్రజలు మాత్రం మురుగునీరు, కలుషిత వాతావరణంలో నివసిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం మూసీ నిర్వాసితులకు అన్నివిధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. "ప్రజాప్రభుత్వం నిరుపేదలకు అండగా ఉంటుందే తప్ప అన్యాయం చేయబోదు. కొందరు వ్యక్తులు తమ ఫామ్‌హౌజ్‌లను మిగతా 2లో..

## అభిమాని కోరిక తీర్చిన ఏపీ సీఎం చంద్రబాబు




రేణిగుంట విమానాశ్రయం వద్ద అభిమానితో ఫోటో దిగిన సీఎం

అభిమాని సురేంద్రబాబు వైద్య ఖర్చుల కోసం రూ.5లక్షల సాయం అందజేసి భరోసా ఇచ్చిన చంద్రబాబు

అభిమాన నాయకుడి పలకరింపుతో సంతోషం వ్యక్తం చేసిన సురేంద్రబాబు

## తిరుమల లడ్డూ ప్రసాదంపై

# ఇంకా కొనసాగుతున్న రాజకీయం

- ఎక్స్ వేదికగా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ ధ్వజం
- చంద్రబాబుపై సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసినా అదే వైఖరి
- రాజకీయ దుర్బుద్ధితో భక్తుల మనోభావాలను దెబ్బ తీసిన బాబు
- వాటన్నింటినీ పూర్తిగా అర్థం చేసుకున్న సుప్రీంకోర్టు
- పొలిటికల్ డ్రామా చేయొద్దంటూ అక్షింతలు




అమరావతి: సుప్రీంకోర్టు న్యాయమూర్తులు చంద్రబాబునాయుడుపై తీవ్ర వ్యాఖ్యలు చేసినప్పటికీ లడ్డూ ప్రసాదం విషయంపై టీడీపీ ఇంకా రాజకీయం చేస్తూనే ఉందని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ ఆక్షేపించారు. సుప్రీంకోర్టు శుక్రవారం తీర్పు వెలువరించాక తాను మీడియాతో మాట్లాడిన మాటల వీడియోను ప్రధాన మంత్రి మోదీ, కేంద్ర మంత్రులు, జాతీయ పార్టీలు, ప్రాంతీయ పార్టీలు, ఆ పార్టీల నేతలకు ట్యాగ్ చేస్తూ శనివారం ఆయన ఎక్స్ (ట్విటర్)లో పోస్టు చేశారు. ఆ వీడియోలో వైఎస్ జగన్ ఏమన్నారంటే..

## ఎంజీఆర్‌పై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆసక్తికర ట్వీట్...




- డీఎంకేకు చెక్ పెట్టేందుకేనా?
- ఏఐఏడీఎంకే పార్టీ ఏర్పాటై ఈ నెల 17తో 53ఏళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో పవన్ ట్వీట్
- ఎంజీఆర్ అభిమానులకు జనసేనాని శుభాకాంక్షలు
- చిన్నప్పుడు చెన్నైలోనే 'పురచ్చి తలైవర్'పై అభిమానం ఏర్పడిందని వ్యాఖ్య

# పీఎం యశస్వికి దరఖాస్తుల ఆహ్వానం

హైదరాబాద్ సిటీబ్యూరో: పీఎం యశస్వికి దరఖాస్తు చేసుకోవాలని అధికారులు ప్రకటనలో తెలిపారు. స్కాలర్‌షిప్‌ల కోసం బీసీ, ఈబీసీ విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు కోరారు. ఎంపికైన 9, 10వ తరగతి విద్యార్థులకు రూ.75వేల చొప్పున ఉపకార వేతనం అందిస్తామని తెలిపారు. ఇంటర్ విద్యార్థులకు రూ.1.25 లక్షలు ఇవ్వనున్నట్టు పేర్కొన్నారు. 31 వరకు దరఖాస్తు చేసుకోవాలని, పట్టణంలో వార్షిక ఆదాయం రూ.2 లక్షలు, గ్రామీణ ప్రాంతంలో రూ.1.50లక్షలకు మించరాదని వెల్లడించారు.

బీఎస్సీ నర్సింగ్ ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల ఆహ్వానం

కాళోజీ యూనివర్సిటీ అనుబంధంగా ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ నర్సింగ్ కళాశాల్లో కాంపిటెంట్ అథారిటీ కోటా కింద 2024–25 విద్యా సంవత్సరానికి నాలుగేండ్ల బీఎస్సీ కోర్సుల్లో ప్రవేశానికి టీజీ-ఈఏపీసెట్-2024లో అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్‌సైన్సెస్ వారు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివారం నుంచి ఈ నెల 14 వరకు https://tsparamed.tsche.in వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని తెలిపారు. ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసిన ఒరిజినల్ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ తర్వాత అర్హత ప్రమాణాల ఆధారంగా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల తాత్కాలిక ఫైనల్ మెరిట్ స్థానం సిద్ధం చేయనున్నట్టు వివరించారు.

### తిరుమల అన్న ప్రసాదంలో జెర్రీ దుమారం..

# దుష్ప్రచారమంటున్న టీటీడీ

తిరుపతి: తిరుమలలో అన్న ప్రసాదం లో జెర్రీ ప్రత్యక్షం అయిందన్న ప్రచారం కలకలం రేపింది. పాంచజన్యము అన్న ప్రసాద కేంద్రంలో పెరుగన్నం స్వీకరించిన భక్తుడికి జెర్రీ కనిపించిదన్న వార్త కలవరపాటుకు గురిచేసింది. శనివారం మధ్యాహ్నం జరిగిన ఈ ఘటన పై భక్తుడు విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేస్తానని తెలుపడంతో ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఈ విషయం సోషల్ మీడియాలోనూ వైరల్ కావడంతో టీటీడీ ఉన్నతాధికారుల దృష్టికి వెళ్ళింది. దీంతో టీటీడీ స్పందించింది. అన్న ప్రసాదంలో జెర్రీ పడిందన్న విషయం పూర్తిగా దుష్ప్రచారమని ప్రకటన విడుదల చేసింది. మాధవ నిలయంలోని అన్నప్రసాద కేంద్రంలో తాను తిన్న అన్నప్రసాదంలో జెర్రీ కనబడిందని భక్తుడు చేసిన ఆరోపణలలో వాస్తవం లేదని టీటీడీ తెలిపింది. తిరుమల శ్రీవారి దర్శనార్థం వేలాదిమంది భక్తులకు వడ్డించడానికి పెద్ద మొత్తంలో అన్నప్రసాదాలను తయారుచేస్తోందని, జెర్రీ వచ్చిందని సదరు భక్తుడు పేర్కొనటం ఆశ్చర్యకరంగా ఉందని టీటీడీ పేర్కొంది. ఒకవేళ పెరుగు అన్నాన్ని కలపాలంటే కూడా ముందుగా వేడి చేసిన అన్నాన్ని బాగా కలియపెట్టి తరువాత పెరుగు కలుపుతారని, అలాంటప్పుడు జెర్రీ ప్రత్యక్షం కావడం అనేది కావాలని చేసిన చర్య మాత్రమే గానే భావించాల్సి వస్తుందని టీటీడీ ప్రకటనలో అభిప్రాయపడింది. భక్తులెవరూ ఇలాంటి ప్రచారాలను నమ్మవద్దని టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది.

### హర్యానా సీఎంగా కుమారి సెల్జా?..

# భూపిందర్ హుడా ఏమన్నారంటే..

న్యూఢిల్లీ: దేశంలో బీజేపీ హవా క్రమంగా తగ్గిపోతున్నది. గత పదేండ్లలో నాలుగైదు మినహా దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో కాషాయ జెండా ఎగురవేశాయి. అయితే ప్రభుత్వ వ్యతిరేకత పెరిగిపోతుండటం, మోదీ మేనియా పడిపోవడంతో ప్రతిపక్షాలు పుంజుకుంటున్నాయి. బీజేపీ గద్దెదించడమే అజెండాగా ఒక్కో రాష్ట్రంలో పాగావేస్తూ వస్తున్నాయి. తాజాగా ఎన్నికల ముగిసిన హర్యానా , జమ్ముకశ్మీర్‌లోనూ కమలం పార్టీ ప్రతిపక్షానికి పరిమితమవనుందని ఎగ్జిట్‌పోల్స్ స్పష్టం చేశాయి. హర్యానాలో బీజేపీ హ్యాట్రిక్‌కు బ్రేక్ వేసిన ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి పూర్తి మెజార్టీని ఇవ్వనున్నాయని పేర్కొన్నాయి. దీంతో రాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రి ఎవరనేదానిపై చర్చ నడుస్తున్నది. ఈ నేపథ్యంలో పార్టీ సీనియర్ నాయకురాలు కుమారి సెల్జా పేరు ప్రముఖంగా వినిపిస్తున్నది. సీఎం పీఠంపై సెల్జా కూర్చునే అవకాశాలు ఎక్కువగా ఉందన్న చర్చనడుస్తున్నది. దానికోసం ఆమె కూడా జోరుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి, పార్టీ సీనియర్ నేత భూపిందర్ హుడా ఏమన్నారంటే.. మనది ప్రజాస్వామ్యం. ముఖ్యమంత్రి ఎవరైనా కావచ్చు. అయితే ఆ విషయాన్ని నిర్ణయించేది ఎమ్మెల్యేలు, పార్టీ అధిష్ఠానమని వెల్లడించారు. పార్టీ చెప్పినట్లు అంతా నడుచుకోవాల్సిందేనని స్పష్టం చేశారు. తాము ఎన్ని స్థానాలు గెలుస్తామన్న దానిపై స్పష్టత రావాల్సి ఉందన్నారు. అయితే మెజార్టీ సీట్లలో విజయం సాధిస్తామన్న నమ్మ ఉందని చెప్పారు. కాగా, ముఖ్యమంత్రి పదవి కోసం కుమారి సెల్జా, రణ్‌దీప్ సుర్జేవాలా గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తున్నది. ఇద్దరిలో అధిష్ఠానం ఎవరివైపు మొగ్గుచూపుతుందో చూడాలి మరి. హర్యానాలో 90 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. శనివారం ఒక విడతలో అన్ని సీట్లకు పోలింగ్ జరిగింది. హర్యానాను హస్తం పార్టీ చేజిక్కించుకుంటుందని, 44 నుంచి 61 స్థానాలు వస్తాయని ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు అంచనావేశాయి. ఈ నెల 8న ఓట్లను లెక్కించనున్నారు.

## అభిమాని కోరిక తీర్చిన ఏపీ సీఎం చంద్రబాబు

అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. తనతో ఫోటో దిగాలన్న అభిమాని కోరికను చంద్రబాబు తీర్చారు. రేణిగుంటకు చెందిన మానసిక వికలాంగుడైన పసుపులేటి సురేంద్రబాబు (30) క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడు. అతనికి చిన్న తనం నుంచి చంద్రబాబు అంటే అంతులేని అభిమానం. తాను చనిపోయే లోపు అభిమాన నాయకుడు చంద్రబాబుతో ఫోటో దిగాలన్న కోరిక సురేంద్రబాబుకు ఉంది. ఈ విషయం స్థానిక నాయకుల ద్వారా చంద్రబాబు దృష్టికి వెళ్లింది. ఈ నేపథ్యంలో తిరుమల పర్యటన ముగించుకుని శనివారం రేణిగుంటలో విమానం ఎక్కేందుకు ఎయిర్ పోర్టుకు వెళుతున్న చంద్రబాబు విమానాశ్రయం గేటు వద్ద వాహనం దిగి సురేంద్రబాబును పరామర్శించారు. ఫోటో దిగాలన్న అతని కోరికను నెరవేర్చడంతో పాటు సురేంద్రబాబుకు చికిత్స నిమిత్తం రూ.5లక్షల చెక్కును అందించారు. అన్ని విధాలుగా అండగా ఉంటానని, భయపడొద్దని చంద్రబాబు భరోసా ఇచ్చారు. తమ అభిమాన నేత ఆప్యాయంగా పలకరించి ఫోటో దిగడంతో సురేంద్రబాబు సంతోషాన్ని వ్యక్తం చేశాడు.

## ఎంజీఆర్‌పై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆసక్తికర ట్వీట్...

అమరావతి: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తమిళనాడు మాజీ సీఎం, దిగ్గజ నటుడు ఎంజీఆర్‌పై తాజాగా ఆసక్తికర ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా అన్నాడీఎంకే (ఏఐఏడీఎంకే) పార్టీ ఏర్పాటై ఈ నెల 17తో 53 ఏళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో ఆ పార్టీ వ్యవస్థాపకుడు ఎంజీఆర్ అభిమానులకు జనసేనాని శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎంజీఆర్‌పై ప్రశంసలు కురిపించారు. "చిన్నప్పుడు చెన్నైలో ఉన్న సమయంలోనే 'పురచ్చి తలైవర్', శ్రీ ఎంజీఆర్ గారి పట్ల ప్రేమ, అభిమానం నాలో అంతర్భాగంగా ఉన్నాయి. ఆ ప్రేమాభిమానాలు ఇప్పటికీ చెక్కుచెదరకుండా అలాగే ఉన్నాయి. రాబోయే అన్నాడీఎంకే 53వ ఆవిర్భావ దినోత్సవం (అక్టోబర్ 17న) సందర్భంగా 'పురచ్చి తలైవర్' ఆరాధకులు, అభిమానులందరికీ నా శుభాకాంక్షలు. మైలాపూర్‌లో చదువుతున్నప్పుడు మా తమిళ భాషా ఉపాధ్యాయుడి ద్వారా పురచ్చి తలైవర్ గురించి నేను మొదటిసారిగా తెలుసుకున్నాను. పరోపకారం, దయాగుణం, నిష్కపటత్వం, తన ప్రజల పట్ల శ్రద్ధ ఈ నాలుగు విషయాలను కలిగి ఉన్న రాజులా ఆయన వెలుగొందారు" అని పవన్ తన ట్వీట్‌లో రాసుకొచ్చారు. కాగా, ఈ ట్వీట్ పవన్‌ను వ్యతిరేకిస్తున్న తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వానికి చెక్ పెట్టేలా, ఏఐఏడీఎంకేకి దగ్గరయ్యేలా ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సనాతన ధర్మం విషయంలో డీఎంకే నేత, తమిళనాడు డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్ గతంలో చేసిన వ్యాఖ్యలను తిరుమలలో నిర్వహించిన వారాహి డిక్లరేషన్ సభలో పవన్ తిప్పికొట్టిన విషయం తెలిసిందే. దాంతో జనసేనాని లక్ష్యంగా డీఎంకే పార్టీ సోషల్ మీడియా వింగ్ పాత వీడియోలను పోస్ట్ చేస్తూ ట్రోల్ చేయడం మొదలెట్టింది. అంతటితో ఆగకుండా ఉదయనిధి అనుచరులు ఈ వివాదంలోకి చిరంజీవిని లాగారు. 'మీ సోదరుడిని ఎమోషన్స్‌ను కంట్రోల్ చేసుకోమని చెప్పండి' అంటూ చిరును ట్యాగ్ చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. దానికి కౌంటర్‌గానే పవన్ కల్యాణ్ ఇప్పుడీ ట్వీట్ చేసి ఉంటారని తెలుస్తోంది. ఇప్పుడు డీఎంకే వారు జనసేనానిపై ఏ వ్యాఖ్యలు చేసినా... జనసేన శ్రేణులతో పాటు ఏఐఏడీఎంకే వారు కూడా పవన్‌కు మద్దతుగా నిలిచే అవకాశం ఉంది.

### తెలంగాణ సర్కార్
### తాజా ఆర్డినెన్స్‌కు గెజిట్ విడుదల ..

# హైడ్రాకు మరింత బలం

హైదరాబాద్: బల్దియా చట్టంలో కొత్త సెక్షన్ (374 బీ) చేరుస్తూ తెలంగాణ సర్కార్ ఆర్డినెన్స్ జారీ చేసింది. దీనికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలుపగా, శనివారం రాజ్ భవన్ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. హైడ్రాకు మరింత బలాన్ని చేకూర్చేందుకు ప్రభుత్వం ఈ ఆర్డినెన్స్ ను తీసుకువచ్చింది. తాజా చట్టం ద్వారా జీహెచ్ఎంసీ కమిషనర్‌కు సమకూరే అధికారాలను రాష్ట్ర ప్రభుత్వం ఏ ఇతర సంస్థకైనా బదిలీ చేయవచ్చు. జీహెచ్ఎంసీ కమిషనర్‌కు సమకూరే అధికారాలను హైడ్రాకు బదలాయించాలని ఇటీవల జరిగిన క్యాబినెట్ భేటీ నిర్ణయించింది. అయితే అసెంబ్లీ సమావేశాలకు మరింత సమయం ఉండటంతో ప్రభుత్వం ఆ నిర్ణయాన్ని తక్షణం అమల్లోకి తెచ్చేందుకు ఆర్డినెన్స్ జారీ చేయాలని గవర్నర్‌కు ప్రతిపాదనలను పంపారు. గవర్నర్ ఆమోదించడంతో తాజాగా గెజిట్ నోటిఫికేషన్ విడుదలైంది. ఆర్డినెన్స్ అమలు ఆరు నెలల వరకూ ఉండనున్న నేపథ్యంలో ఆ లోపు రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం ఈ చట్ట సవరణకు సంబంధించి బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపజేసుకోనుంది. సెక్షన్ 374 బీ లోని అధికారాలను హైడ్రాకు బదలాయిస్తే జీహెచ్ఎంసీ పరిధిలో హైడ్రా కమిషనర్ ఎటువంటి చట్టపరమైన అవాంతరాలు లేకుండా నేరుగా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది.

## బూటకపు హామీలు ఇచ్చిన కాంగ్రెస్

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతులకు, ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఉద్దేశించిన సొమ్ములో అవినీతికి పాల్పడుతున్నాయని, రైతుల జీవితాలను దుర్భరం చేస్తున్నాయని విమర్శించారు. కాంగ్రెసను 'అర్బన్ నక్సల్స్ ముఠా' నడుపుతోందని, ప్రజలు ఐక్యంగా ఉండి ఆ పార్టీ ప్రమాదకర ఎజెండాను తిప్పికొట్టాలన్నారు. బ్రిటిష్ ప్రభుత్వం బంజారాలను వేధించిందని, బ్రిటీషర్లు దేశాన్ని వదిలివెళ్లిపోయిన తర్వాత ఆ వేధింపులను కాంగ్రెస్ కొనసాగించందన్నారు. బంజారాలను ప్రధాన స్రవంతిలోకిరాకుండా అడ్డుకుందన్నారు. వాషిం జిల్లాలోని పోహారాదేవి గ్రామంలో నిర్మాణం పూర్తిచేసుకున్న బంజారా విరాసత్ మ్యూజియం భవిష్యత్తుతరాలకు బంజారా సమాజం గొప్ప సంస్కృతిని పరిచయం చేస్తుందన్నారు. ఆ గ్రామంలోని జగదాంబ మాత ఆలయాన్ని మోదీ సందర్శించి పూజలు చేశారు. సంత్ సేవాలాల్ మహారాజ్, సంత్ రామారావు మహారాజ్ సమాధులను సందర్శించి నివాళి అర్పించారు. కాగా, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం 18వ విడత కింద 9.5కోట్ల మంది రైతుల ఖాతాల్లోకి రూ.20వేల కోట్లను ప్రధాని బదిలీ చేశారు.

# తిరుమల లడ్డూ ప్రసాదంపై ఇంకా కొనసాగుతున్న రాజకీయం

మొదటి పేజి తరువాయి

'కల్తీ నెయ్యి వాడలేదని ఈవో చెప్పినా, లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు ఉందని ముఖ్యమంత్రి ఎలా చెబుతారు? ఆధారాలు లేకపోయినా సీఎం మీడియా ముందు అలా ఎలా మాట్లాడుతారు? ఒకవైపు విచారణ జరుగుతుండగా.. ఆ వ్యాఖ్యలతో సిట్ ప్రభావితం కాదా? తమ నివేదిక తప్పు కావచ్చని స్వయంగా ఎన్‌డీడీబీ రిపోర్టులోనే రాశారు కదా? ఎన్‌డీడీబీ నివేదికపై సెకండ్ ఒపీనియన్ ఎందుకు తీసుకోలేదు? అదొక్కటే కాదు.. దేశంలో ఎన్నో ల్యాబ్స్ ఉన్నాయి కదా? ముఖ్యమంత్రి ప్రకటనకు పూర్తి విరుద్ధంగా ఈవో ప్రకటన ఉంది. ఆ నెయ్యి వాడనే లేదని ఈవో చెప్పారు. సీఎం చేసిన ప్రకటనకు ఎలాంటి ఆధారాలు లేవు. దర్యాప్తునకు ఆదేశించినప్పుడు పదాల గారడీ ఎంత మాత్రం అవసరం లేదు. ఎన్‌డీడీబీ నివేదిక జూలైలో వస్తే దానిపై ముఖ్యమంత్రి ఎందుకు సెప్టెంబరులో మాట్లాడినట్లు? జూలైలోనే ఎందుకు మాట్లాడలేదు? మీడియాతో మాట్లాడటానికి ముందు లడ్డూలను పరీక్షించడం సరైనదని సీఎం భావించలేదా? అసలు బహిరంగ ప్రకటనలు ఎందుకు చేయాలి? దాని వల్ల సిట్ దర్యాప్తు ప్రభావితం కాదా? అది కోట్ల మంది మనోభావాలను దెబ్బ తీస్తుందని తెలియదా? సిట్ ఏర్పాటు చేసినా, ఇంకా కల్తీ నెయ్యిపై ప్రకటన ఎలా చేస్తారు? మీడియాతో ఎలా మాట్లాడుతారు?'.. అని సుప్రీంకోర్టు గత 30వ తేదీన వ్యాఖ్యానించింది అని చెప్పారు.

**ఈవో, సీఎం పరస్పర విరుద్ధ ప్రకటనలు**



'ఎఫ్ఐఆర్ సెప్టెంబరు 25న రిజిస్టర్ చేస్తే.. అంతకు ముందే సెప్టెంబరు 18న ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి స్టేట్‌మెంట్ ఇచ్చాడు. సిట్ ఏర్పాటైంది సెప్టెంబరు 26న అయితే.. అంతకన్నా ముందే ఎలా ప్రకటన ఇచ్చాడంటూ.. సీఎం బహిరంగ ప్రకటన కోట్ల మంది భక్తుల మనోభావాలను దెబ్బ తీస్తుందని కోర్టు చెప్పింది. ఇన్ని రకాలుగా చంద్రబాబును సుప్రీంకోర్టు ఆక్షేపించింది. అయితే మళ్లీ ఇవాళ కూడా.. కల్తీ నెయ్యి వాడలేదని ఈవో చెప్పిన విషయాన్ని ప్రస్తావిస్తూ చంద్రబాబు చేసిన తప్పును సుప్రీంకోర్టు ఎత్తి చూపింది. బాబు తాను స్వయంగా ఏర్పాటు చేసుకున్న సిట్‌ను రద్దు చేస్తూ.. సీబీఐ డైరెక్టర్ పర్యవేక్షణలో ఇద్దరు సీబీఐ అధికారులు, వారికి సహకారం అందించడానికి ఇద్దరు రాష్ట్ర అధికారులు.. వీరికి తోడు ఎఫ్ఎస్ఎస్ఏఐ (ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా) నుంచి ఒకరు నియమితులవుతారని.. వీరందరూ లడ్డూకి సంబంధించిన విషయంపై నివేదిక ఇస్తారని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఇంత స్పష్టంగా సుప్రీంకోర్టు ఆదేశించినా.. చంద్రబాబులో ఏ మాత్రం పశ్చాత్తాపం కనిపించలేదు. ఆయనకు వ్యక్తిత్వం ఉంటే ముందు ప్రజలను క్షమాపణ కోరాలి. తర్వాత తిరుమలలో తప్పు చేశానని స్వామి వారిని వేడుకోవాలి. అవేవీ చేయడం లేదు. టీడీపీ దుష్ప్రచారం ఆపలేదు' అని వైఎస్ జగన్ ఆవేదన వ్యక్తం చేశారు.

# జమ్మూ కశ్మీర్లో నేషనల్ కాన్ఫరెన్స్ కాంగ్రెస్ కూటమి వైపే మొగ్గు!

మొదటి పేజి తరువాయి

జేకేఎన్సీ-కాంగ్రెస్ కూటమిలో జేకేఎన్ఎస్ 33-35, కాంగ్రెస్ 13-15 స్థానాలు గెలవవచ్చు. జేకేఎన్సీ 29 శాతం, కాంగ్రెస్ 14 శాతం, బీజేపీ 24 శాతం, జేకేపీడీపీ 16 శాతం, ఏఐపీ 5 శాతం, ఇతరులు 12 శాతం ఓట్లు పొందవచ్చని సర్వేలో తేలింది. కలిసి పోటీ చేసిన జేకేఎన్సీ-కాంగ్రెస్ కూటమికి 43 శాతం ఓట్లు వచ్చే అవకాశాలున్నాయి. ఈ సర్వే ఫలితాల్లో మూడు శాతం ప్లస్ ఆర్ మైనస్ మార్జిన్ ఉండే అవకాశాలున్నాయి.

జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రిగా ఎవరికి ప్రాధాన్యతిస్తారని సర్వేలో కోరగా జేకేఎన్సీ నేత, మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాకు సుమారు 28 శాతం మంది మద్దతిచ్చారు. ఆయన అనుభవం రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడుతుందనే అభిప్రాయాన్ని ఓటర్లు వెలబుచ్చారు. ఒమర్ అబ్దుల్లా తండ్రి, రాష్ట్ర సీనియర్ నేత, మాజీ సీఎం ఫరూక్ అబ్దుల్లాకు సుమారు 2 శాతం మందే మద్దతిచ్చారు. జేకేపీడీపీ అధినేత, మాజీ సీఎం మెహబూబా ముఫ్తీకి, ఏఐపీ అధినేత లోక్సభ సభ్యులు ఇంజినీర్ రషీదుకు చెరో 8 శాతం మద్దతు సర్వేలో కనిపించింది. కాంగ్రెస్-జేకేఎన్సీ మధ్య పొత్తు ఈ ఎన్నికల్లో కీలకంగా పనిచేసింది. దాదాపు 46 శాతం మంది కాంగ్రెస్-జేకేఎన్సి కూటమి తమ ప్రయోజనాలకు ఉత్తమంగా ఉపయోగపడుతుందని విశ్వసించారు. హిందువుల ఏకీకరణతో ప్రయోజనం పొందాలని చూసిన బీజేపీకి జమ్మూ ప్రాంతంలో లబ్ధి చేకూరింది. జమ్మూలో కాంగ్రెస్ పేలవమైన ప్రచారం కూడా బీజేపీకి కలిసివచ్చింది. అధిక ప్రచారంతో నిత్యం వార్తల్లో ఉన్న అవామీ ఇత్తేహాద్ పార్టీ (ఏఐపీ) ఒక్క సీటుకే పరిమితం కావచ్చు. పీపుల్స్ కాన్ఫరెన్స్, అప్నీ పార్టీ వంటి చిన్న పార్టీలను కలుపుకొని మొత్తంమీదా ఇతరులకు దాదాపు 4 నుండి 5 సీట్లు రావచ్చని సర్వేలో తేలింది. అసెంబ్లీ ఎన్నికల్లో నిరుద్యోగం ప్రధాన సమస్యగా ఉందని సర్వేలో వెల్లడైంది. ఉపాధి కల్పన, ఆర్థికాభివృద్ధి పరంగా ఈ ప్రాంతం ఎదుర్కొంటున్న సవాళ్లను ఓటర్లు




ఎత్తిచూపారు. నిత్యవసర వస్తువుల ధరలతో పాటు విద్యుత్ చార్జీల పెరుగుదల, ఆశించిన అభివృద్ధి లేకపోవడం ఎన్నికల్లో కీలకాంశాలుగా మారాయి. అభివృద్ధిలో కొంత మెరుగ్గా ఉందని 30 శాతం మంది అభిప్రాయపడినా, 40 శాతం కంటే ఎక్కువ మంది గత 5-6 సంవత్సరాలలో అభివృద్ధికి సంబంధించి ఎటువంటి మార్పు కనిపించలేదని చెప్పారు. 22 శాతం మంది అభివృద్ధి మరింత దిగజారిందన్నారు. ఇటీవల శాంతిభద్రతలు గణనీయంగా మెరుగుపడ్డాయని 30 శాతం మంది చెప్పగా, మిగతావారు పెదవి విరిచారు. జమ్మూ కశ్మీర్ పురోగతిపై కేంద్ర ప్రభుత్వం పలు హామీలు ఇస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో భద్రతకు సంబంధించి ప్రజల్లో తీవ్ర అసంతృప్తి కనిపించింది. మౌలిక సదుపాయల కల్పన, ఆరోగ్య పరిరక్షణ, విద్యాపరంగా అభివృద్ధిపై ప్రజల్లో ఆందోళన కనిపించింది. నరేంద్ర మోదీ ప్రభుత్వం 2019 ఆగస్టులో జమ్మూ కశ్మీర్కు స్వయం ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370 రద్దు చేయడం, రాష్ట్ర హోదాను తొలగించి లడఖ్ను వేరు చేస్తూ రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా ప్రకటించడంపై అత్యధిక ప్రజలు ఆగ్రహంగా ఉన్నట్టు సర్వేలో స్పష్టమైంది. రాష్ట్ర హోదాను తిరిగి కల్పించాలని 67 శాతం మంది గట్టిగా కోరారు. జమ్మూ కశ్మీర్లో 2014 తర్వాత దాదాపు దశాబ్ద కాలం అనంతరం అసెంబ్లీ ఎన్నికలు జరుగుతుండడతో రాజకీయంగా అనేక ఆసక్తికరమైన అంశాలున్నాయి. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీకి స్పష్టమైన మెజార్టీ రాకపోవడంతో బీజేపీ, జేకేపీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిరది. అనేక రాజకీయ పరిణామాల మధ్య ఈ సంకీర్ణ ప్రభుత్వం 2018లో రద్దయ్యింది. 2022లో నియోజకవర్గాల పునర్విభజన అనంతరం అసెంబ్లీ స్థానాల సంఖ్య 83 నుండి 90 పెరగడంతో రాజకీయంగా ఇది కీలకంగా మారింది. బీజేపీ ఆశలు పెట్టుకున్న జమ్మూ ప్రాంతంలో సీట్లు 37 నుండి 43కు పెరగగా, కశ్మీర్ లోయలో సీట్లు 46 నుండి 47కు పెరిగాయి. పీపుల్స్ పల్స్, డిజిటల్ వార్త సంస్థ సౌత్ ఫస్ట్ సంస్థలు సంయుక్తంగా జమ్మూ కశ్మీర్ ప్రజల మనోభావాలను తెలుసుకునేందుకు పీపీఎస్ విధానంలో 25 నియోజకవర్గాలను ఎంపిక చేసుకొని సర్వే సర్వేహించాయి. శాస్త్రీయమైన పద్ధతిలో ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ నుండి నాలుగు పోలింగ్ స్టేషన్లను ఎంపిక చేసుకున్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్లో ఎలక్ట్రోల్ రోల్స్ నుండి అన్ని ప్రాంతాల్లో కులం, మతం, వయస్సు, పురుషులు, మహిళలు సరిసమాన నిష్పత్తిలో ఉండేలా ఎంపిక చేసుకొని మొత్తం 2016 సాంపిల్సును సర్వే కోసం సేకరించడం జరిగింది. సర్వే కోసం తయారు చేసిన నిర్మాణాత్మకమైన ప్రశ్నాపత్రంతో సంస్థ తరపున రీసెర్చ్ స్కాలర్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు క్షేత్రస్థాయిలో ఓటర్లను ముఖాముఖిగా కలుసుకొని వారి అభిప్రాయాలను సేకరించింది. జమ్మూ కశ్మీర్ ఎన్నికల సర్వే నివేదికను పీపుల్స్ పల్స్ డైరెక్టర్ ఆర్.దిలీప్ రెడ్డి నేతృత్వంలో పీపుల్స్ పల్స్ సీనియర్ పరిశోధకులు జి.మురళీకృష్ణ, ఐ.వి.మురళీకృష్ణశర్మ రూపొందించారు.

### ప్రజల ఆస్తి తగ్గుతుంటే..

# మీ ఆస్తులెలా పెరిగాయి?



కొందరు వ్యక్తులు తమ ఫామ్‌హౌజ్‌లను రక్షించుకోవడం కోసం మూసీ నిర్వాసితులను ఒక రక్షణ కవచంలా వాడుకుంటున్నారు. వారి కుట్రలను అర్థం చేసుకోవాలి. మూసీ నిర్వాసితులను ప్రభుత్వం అనాథలను చేయదు. వారికి ప్రత్యామ్నాయం ఏర్పాటు చేసే బాధ్యత ప్రభుత్వానిదే. మూసీ రివర్, బఫర్ జోన్లలో ఉన్న నిరుపేదలను ప్రభుత్వం ఆదుకుంటుంది. పేదలకు మేలు చేసే విషయంలో విపక్ష నేతలతో సహా ఒక కమిటీ వేస్తాం. పేదలకు మేలు జరిగేలా తగు సూచనలు చేయాలి. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు సచివాలయానికి రావాలి. వారితోపాటు నేను, డిప్యూటీ సీఎం, అధికారులు కూర్చుందాం. మూసీ ప్రణాళికలపై చర్చిద్దాం. ప్రజలకు ఇళ్లు ఇస్తే మేలు జరుగుతుందా? లేక డబ్బులిస్తే మేలు జరుగుతుందా అనే విషయాలపై ఆలోచిద్దాం.

మూసీని కాపాడుకోవాలి..

మూసీ నది, చెరువులు, కుంటలు చివరకు నాలాలను సైతం ఆక్రమించారు. ఇలాగే వదిలేస్తూ.. మూసీ నదిని మూసేద్దామా? 1908లో వరదలు వచ్చినప్పుడు జరిగిన విపత్తు వంటివి పునరావృతం కావొద్దంటే మూసీని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతగానో ఉంది. గుజరాత్‌లో సబర్మతి నదిని నరేంద్ర మోదీ ప్రక్షాళన చేస్తే చప్పట్లు కొట్టిన బీజేపీ నాయకులు.. మూసీ ప్రక్షాళన అంటే మాత్రం ఎందుకు సహకరించడం లేదు?

ఆస్తుల లెక్కలు చూద్దామా?

తెలంగాణ ప్రజల ఆస్తులు తగ్గుతుంటే.. గత ప్రభుత్వంలోని వారి ఆస్తులు ఎలా పెరిగాయి? 2004లో కేసీఆర్, 2005లో హరీశ్‌రావుల ఎన్నికల అఫిడవిట్ల నుంచి.. ఇప్పటి వాళ్ల ఆస్తుల వివరాలను చూద్దామా. కొందరు సోషల్ మీడియాతో అధికారంలోకి రావాలని కలలు కంటున్నారు. కానీ సోషల్ మీడియాతో అధికారంలోకి రావడం ఏమోగానీ.. చర్లపల్లి జైలుకు వెళ్లడం మాత్రం ఖాయం.

నిర్వాసితులకు మలక్‌పేట, అంబర్‌పేటల్లో ఇళ్లు

మూసీ నిర్వాసితులకు మంచి జీవితాన్ని ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. మలక్‌పేట్‌లో ఉన్న రేస్‌కోర్స్, అంబర్‌పేటలో ఉన్న పోలీస్ అకాడమీలను హైదరాబాద్ శివార్లకు తరలిస్తాం. ఈ ప్రాంతాల్లో మూసీ నిర్వాసితులకు ఇళ్లు కట్టిద్దాం. కేటీఆర్, హరీశ్‌రావులకు నిజంగా పేదలపై ప్రేమ ఉంటే.. వారికి ఉన్న వందల ఎకరాల ఫామ్‌హౌజ్‌ల నుంచి కొన్ని ఎకరాలను నిరుపేదలకు పంచి ఇవ్వాలి. బీఆర్ఎస్ పార్టీ ఖాతాలో రూ.1,500 కోట్లు ఉన్నాయి. అందులో నుంచి రూ.500 కోట్లు పేదలకు ఇవ్వొచ్చుకదా! బీఆర్ఎస్ హయాంలో కేవలం రూ.17 వేలకోట్లు రుణమాఫీ చేస్తే మేం నెల రోజుల్లోనే రూ.18 వేల కోట్ల రైతు రుణమాఫీ చేశాం. రైతులెవరూ రోడ్ల మీదికి రావొద్దు. ఏవైనా సమస్యలుంటే కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తే సమస్య తీరిపోతుంది.."అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# వాలంటీర్లకు భారీ గుడ్ న్యూస్..!

అమరావతి: ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి నాలుగు నెలల్లోనే పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రజా సంక్షేమం దిశగా అడుగులు వేస్తూ, ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలుచేస్తోంది. తాజాగా ఎన్నికల సమయంలో ఇచ్చిన మరో వాగ్ధానాన్ని అమలు చేయడానికి ప్రణాళికలు రచిస్తోంది. ఈ నెల 10వ తేదీన ఏపీ కేబినెట్ సమావేశం కానుంది. ఈ మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. అందులో భాగంగా కూటమి సర్కార్ ఎన్నికల సమయంలో గత ప్రభుత్వం తీసుకువచ్చిన వాలంటీర్లకు కీలక హామీ ఇచ్చింది. వారికి గౌరవ వేతనం పెంచడమే కాకుండా వారిని విధుల్లో కొనసాగిస్తామని, ఎవ్వరూ రాజీనామా చేయవద్దని హామీ ఇచ్చింది.అయితే కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి నాలుగు నెలలు గడుస్తున్నా సరే వారికి జీతాలు పెరగలేదు. వారికి అందిచాల్సిన వేతనాలు కూడా అందలేదు. సీఎం చంద్రబాబు ముందు ఎన్నిసార్లు వాలంటీర్ల ప్రస్తావన వచ్చినప్పటికీ వారికి త్వరలోనే మంచి అవకాశాలు కల్పిస్తామని చెప్తూ వస్తున్నారు. గత వైసీపీ సర్కార్ వాలంటీర్ల సాయంతోనే అన్ని పథకాలను ప్రజలకు చేరవేసేది. అయితే కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత పరిస్థితి పూర్తిగా తారుమారు అయిపోయింది. ప్రభుత్వ పథకాల అమలు, లబ్ధిదారుల గుర్తింపు, వాలంటీర్లు కీలకంగా వ్యవహరించిన పెన్షన్ల పంపిణీలో కూడా వారికి పాత్ర శూన్యంగా మారింది.

ఈ కేబినెట్ భేటీలోనే...

ఇటీవలే నిర్వహించిన ఓ సమావేశంలో మాట్లాడిన సీఎం చంద్రబాబు త్వరలోనే వాలంటీర్లకు సంబంధించి గుడ్ న్యూస్ చెప్తామని అన్నారు. దీంతో ఈ వారంలో నిర్వహించే కేబినేట్ సమావేశంలో వాలంటీర్లకు సంబంధించి ప్రస్తావన వచ్చే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. దీంతో వారికి సంబంధించి మంత్రి వర్గం గుడ్ న్యూస్ చెప్పే అవకాశం ఉంది. కేబినెట్ సమావేశంలో వాలంటీర్లకు ఏ విభాగంలో విధులకు కేటాయించాలనే దానిపై ఓ స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గౌరవం వేతనం రూ.10వేలపైన కూడా సీఎం చంద్రబాబు సర్కార్ నిర్ణయం తీసుకోనుంది. వారికి దీంతో పాటుగా టెక్నికల్ స్కిల్స్ కూడా అందించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది.

### టీడీపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం

ఏపీలో వాలంటీర్ల కొనసాగింపుపై సందిగ్ధత కొనసాగుతున్న నేపథ్యంలో.. టీడీపీ కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. పేపర్ కొనుగోలు కోసం వాలంటీర్లకు ప్రతి నెలా ఇచ్చే రూ.200ల భత్యం నిలిపివేయనున్నట్లు తెలిసింది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ కార్యక్రమాలపై అవగాహన పెంచుకునేందుకు, ప్రజలకు వివరించేందుకు ఉపయోగపడుతుందనే ఉద్దేశంతో వాలంటీర్లకు పేపర్ భత్యం అందించేవారు. సర్క్యులేషన్ ఎక్కువగా ఉన్న పేపర్ కొనుగోలు చేసేందుకు గానూ ప్రతి నెలా రూ.200 భత్యాన్ని 2.60 లక్షల మంది వాలంటీర్లకు చెల్లిస్తూ వచ్చారు. అయితే టీడీపీ కూటమి ప్రభుత్వం ఈ రూ.200 భత్యాన్ని నిలిపివేయనున్నట్లు సమాచారం.

## మూసీ నిర్వాసితుల జీవనోపాధికి ప్రత్యేక కమిటీ

హైదరాబాద్ : మూసీ నది నిర్వాసితుల జీవనోపాధి కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటుచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కమిటీ చైర్మన్‌గా సెర్ప్ (ఎస్ఈఆర్‌పీ) సీఈఓ, వైస్ చైర్మన్‌గా జీహెచ్ఎంసీ కమిషనర్‌తోపాటు మరో 12 మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసింది. ఇందులో వివిధ శాఖల అధికారులున్నారు. మూసీ నది నిర్వాసితుల జీవనోపాధి దెబ్బతినకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడం ఈ కమిటీ బాధ్యత.. నిర్వాసితులను వేరే ప్రాంతాలకు మార్చిన సమయంలో వచ్చే సమస్యలను ముందుగా గుర్తించి వాటిని పరిష్కరించేందుకు తగిన సూచనలు, కార్యాచరణ నివేదికను 30 రోజుల్లో సమర్పించాల్సి ఉంటుంది. ఇందులో భాగంగా.. పునరావాస ప్రాంతాలకు తరలివెళ్లిన వారికి బతుకుదెరువు కోసం నైపుణ్య శిక్షణ అందిస్తారు. మహిళలను స్వయం సహకార బృందాల్లో చేర్చి, బ్యాంకుల సహకారంతో వడ్డీ లేని రుణాలిచ్చేలా కృషి చేస్తారు. అర్హత ఉన్న ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఆయా కార్పొరేషన్ల ద్వారా ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటారు. మూసీ నిర్వాసిత కుటుంబాల్లో చదువుకునే విద్యార్థుల చదువు ఆగకుండా ఉండేలా చర్యలు చేపడతారు. ఈ పనులన్నీ సక్రమంగా కొనసాగించేందుకు, పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా హెల్ప్‌డెస్కలను ఏర్పాటు చేస్తారు. అంతేకాకుండా క్షేత్రస్థాయిలో నిర్వాసితులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారాలు సూచిస్తారు.

## ముఖ్యమంత్రి సొంత జిల్లాలోనే ఆడపిల్లలకు రక్షణ లేదు



అమరావతి: సీఎం సొంత జిల్లాలోనే ఆడపిల్లలకు రక్షణ లేకుండా పోయిందని మాజీ మంత్రి రోజా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పుంగనూరు నియోజకవర్గంలో ఏడేళ్ల పాపను కిడ్నాప్ చేసి కిరాతకంగా హత్యచేసిన ఉదంతం గుండెను పిండేస్తుందన్నారు. తమకూతురు అదృశ్యమైందని తల్లిదండ్రులు ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు కాపాడలేకపోయారని. నాలుగు రోజుల తర్వాత సమీప ప్రాంతంలోనే బాలిక శవమై కనిపించిందంటే సీఎం, డిప్యూటీ సీఎం, హోంమంత్రి ఏం చేస్తున్నారని రోజా ప్రశ్నించారు. ఇది ప్రభుత్వ అసమర్థత కాదా అన్నారు. లోకేష్ నియోజకవర్గంలో 24 గంటల్లో ముగ్గురు మహిళలపై అత్యాచారం జరిగిందంటే వీళ్లకు పాలించే అర్హత ఉందా అన్నారు. మాజీ సీఎం జగన్ పుంగనూరు వస్తున్నారంటే హోంమంత్రి పరుగులు తీస్తున్నారన్నారు. ఇప్పటికైనా పుంగనూరు ఘటనలో నిందితులను అరెస్ట్ చేసి శిక్షించాలని రోజా డిమాండ్ చేశారు.

## మిల్లంపల్లి వేగినాటి కోటయ్య కాలనీలో.....

### నీటికష్టాలు జాతీయ రహదారి 565 ఎక్కి ధర్నా చెసిన కాలనీవాసులు



యర్రగొండపాలెం, (శుభోదయం న్యూస్): మిల్లంపల్లి పంచాయితీ వేగినాటి కోటయ్య కాలనీలో నీటి ఇబ్బందులపై అక్కడి ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేస్తూ జాతీయ రహదారి 565 పై ధర్నాకు దిగిన ఘటన యర్రగొండపాలెం పట్టణ శివారులో చోటు చేసుకున్నది. కాలనీలో 15 రోజులుగా తాగడానికి, కాలక ృత్యాలు తీర్చుకునేందు కు నీటి సౌకర్యం లేకపోవడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు......మిల్లంపల్లి వేగినాటి కోటయ్య కాలనీలో నీటి ఇబ్బందులపై ఆ కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తంచేస్తూ జాతీయ రహదారి మీద ధర్నాకు దిగిన ఘటన చోటు చేసుకున్నది. ఈ కాలనీలో 15 రోజులు గా తాగడానికి, కాలక ృత్యాలు తీర్చుకునేందు కు నీటి సౌకర్యం లేకపోవడంతో మహిళలలు ముసలి ముతక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.... గత కొన్నిరోజులుగా ఆగ్రామ సర్పంచుకు ,సంబందిత అధికారులకు మొరపెట్టకున్న ఆలకించలేదని చౌడయ్యకు మొరపెట్టుకున్నారు ,అధికారుల అధికార పార్టీ నాయకుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తంచేస్తూ జాతీయ రహదారిపై బిందేలు , మురికి గుడ్డలు రోడ్డు మీద పడేసి ఆందోళన చేపట్టారు. ఈ సందరరేగా మహిళలు మాట్లాడుతూ గత 15 రోజులుగా నీటికరువుతో అల్లాడి పోయామని గతంలో వైసీపీ సర్పంచ్ వాటర్‌ట్యాంక్ ద్వారా నీటి సరఫరా చేసేవారని , అధికారం పార్టీవారు వాటర్ ట్యాంకిలను నిలుపుదల చెయడంతో ఆయన తోలడం లేదని చెప్పుకొచ్చారు , దాంతో 15రోజులుగా నీటి సరఫరా లేదన్నారు. దీంతో కాలనీ వాసులు తాగడానికి మంచి నీటి క్యాన్లధ్వారా కోనుగోలు చేసి తెచ్చుకుంటున్నారని తెలిపారు. కాలక ృత్యాలు తీర్చుకునేందుకు కాలనీ కొండ పైభాగం మిల్లంపల్లి పొలాల వైపు వెళ్లాల్సిన పరిస్థితి దాపురించిందని రోదించారు ... విషయం తెలుసుకున్న చౌడయ్య తన సిబ్బందితో ధర్నావద్దకు చేరుకొని అక్కడి ప్రజలను శాంతింపజేశారు. ఈ విషయమై అధికారులతో చర్చిన మీదట పంచాయితీ కార్యాదర్శి మరియు రాజశేఖరరెడ్డి చేరుకొని రేపటిలోగా నీటి సరఫరా మెరుగుపరుస్తామని హామీ ఇవ్వడంతో మహిళలు , వికలాంగులు ఆందోళన విరమించారు.



## మంత్రికి అర్జీలు ఇచ్చిన జనసేన నాయకులు




సింగరాయకొండ, (శుభోదయం న్యూస్):కొండేపి నియోజకవర్గం, సింగరాయకొండ లో మండల పరిషత్ కార్యాలయంలో ఈ రోజు ఆంధ్రప్రదేశ్ మంత్రి వర్యులు గౌరవనీయులు శ్రీ డోలా బాల వీరాంజనేయ స్వామి గారి ఆధ్వర్యంలో ప్రజల సమస్యలు అర్జీలు తీసుకొనే కార్యక్రమం జరిగినది. ఈ




కార్యక్రమంలో సింగరాయకొండ మండల జనసేన పార్టీ అధ్యక్షులు ఐనాబత్తిన రాజేష్ గారు సింగరాయకొండ మండలం లో పలు సమస్యలు ములగుంట పాడు డ్రైనేజీ అక్రమణ, బుజ్జుల యలమందరెడ్డి నగర్ లో రోడ్లు, డ్రైనేజీలు, నీటి సదుపాయం, కరెంట్ సమస్యలు, కనుమల్ల రోడ్డు లో రహదారి ఆక్రమణ, కనుమళ్ళ లో కరెంట్ సమస్యలు పలు సమస్యల విషయంల గురించి మంత్రి గారికి వినతి పత్రాలు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సింగరాయకొండ మండల ప్రధాన కార్యదర్శి కాసుల శ్రీనివాస్, కార్యదర్శి అనుమల శెట్టి కిరణ్ బాబు, కిచ్చేం శెట్టి ప్రవీణ్ కుమార్, మరియు జన సైనికులు పాల్గొన్నారు.

## వాసవి మాత పై అభిమానం చాటుకున్న మాత (తల్లీ)

ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): పండు ముసలి వయస్సు లో గుగ్గిళ్ళు అమ్ముకుంటూ జీవనం సాగిస్తూ ఆ చిన్న సంపాదన నుంచి ప్రతి సంవత్సరం దసరా నవరాత్రుల సమయంలో అన్నదానానికి వెయ్యి రూపాయలు విరాళం అందిస్తూ వాసవి మాత పై తనకున్న అభిమానాన్ని చాటుకున్న ఆర్యవైశ్య మాత (తల్లి). ఈ సందరరేగా ఆ దేవస్థాన చైర్మన్ కమిటీ సభ్యులు బామ్మ మీరు విరాళం ఇవ్వాల్సిన అవసరం లేదు అని అన్నా కూడా ఆమె ఒప్పుకోకుండా వెయ్యి రూపాయలు అందించడం ఆశ్చర్యమేసిందని స్థానికులు తెలిపారు. ఆ వ ృద్ధురాలిని వాసవి మాత చల్లగా చూడాలని కమిటీ సభ్యులు ఆకాంక్షించారు.

## ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడి గా నియమితులైన ఆకుపాటిని సన్మానించిన ఎమ్మెల్యే ఉగ్ర




ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): ఇటీవల ప్రకాశం జిల్లా ఎంపీటీసీ ల సంఘం అధ్యక్షునిగా నియమితులైన డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ ని సోమవారం నాడు కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్రనరసింహ రెడ్డి పామూరు తెలుగుదేశం పార్టీ ఆఫీసు నందు ఘనంగా దుశ్శాలువతో ఆకుపాటి ని అభినందించి సన్మానించారు.



అనంతరం ఆయన మాట్లాడుతూ ఆకు పాటీ వెంకటేష్ కి వయస్సు తక్కువ అయిన నాయకత్వ లక్షణాలు మెండుగా ఉన్నాయని అన్నారు.ఎంపిటిసిల బలోపేతానికి క ృషి చేయాలని ఆయన సూచించారు. పార్టీ అభివ ృద్ధికి అందరు క ృషి చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పువ్వాడి వెంకటేశ్వర్లు, ఉప్పలపాటి హరిబాబు, నీరు కట్టు నాయబ్ రసూల్, మెంటా నరసింహారావు, దేవరపు మాల్యాద్రి, పందిటి హరీష్, ఆర్ఆర్ రఫీ, ఆవుల నారాయణ, బండ్ల నారాయణ, సాంబయ్య, సరాబు చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మనంపాడు తెలుగు తమ్ముళపై మంత్రి గొట్టిపాటి ఆగ్రహం?

తాను వద్దన్న వ్యక్తికి మరలా తీసుకువచ్చి ఉద్యోగం కోసం ప్రయత్నాలు

గత వైసిపి ప్రభుత్వ పాలనలో గొట్టిపాటి పై బహిరంగంగా దురాషేలాడిన వ్యక్తి గుర్రం హరిబాబు

ప్రభుత్వం మారగానే తెలుగుతమ్ములతో కలిసిన గుర్రం హరిబాబు

సాక్షాత్తు దేవదాయశాఖ కమిషనర్ పైనే కేసు పెట్టిన హరిబాబుకి ఆ డీసీలు ఎందుకు సహాయం చేస్తున్నారు?

హరిబాబు దేవస్థానంలో పనిచేసినప్పుడు వైసీపీ అండతో ఎంతోమందిని ఇబ్బంది పెట్టాడని సిబ్బంది ఆరోపణలు








ఏపీ స్టేట్ బ్యూరో, (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా అద్దంకి మండలం సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో ఒక సాధారణ అటెండర్ గా విధులు నిర్వహించే గుర్రం హరిబాబు సాక్షాత్ ఒక నియోజకవర్గ ఎమ్మెల్యే గొట్టిపాటి రవిని బహిరంగంగా పలుసార్లు దురాషేలాడారని అప్పటి ప్రత్యక్ష సాక్షులు సిబ్బంది తెలియజేశారు. కొంతమంది బొమ్మనంపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు హరిబాబు దగ్గర కొంత తీసుకొని వత్తాసు పలుకుతున్నారని మంత్రి గొట్టిపాటి రవికి పిఏ ద్వారా ఒత్తిడి తెస్తున్నారని సమాచారం. అందుకనే వారిని దూరంగా ఉంచాలని తెలుగు తమ్ముళ్ల వర్గాల సమాచారం. అప్పటి వైసీపీ ప్రభుత్వంలో ఇన్చార్జి అండదండలు చూసుకుని అర్చకులను, సిబ్బందని చాలా ఇబ్బంది పెట్టే వాడని ఈఓ లకు సైతం బెదిరింపులు చేసేవాడని అక్కడ సిబ్బంది వాపోయారు. నుదుటన ఎర్రటి నామం పెట్టుకొని చాలా అమాయకంగా కనిపించే గుర్రం హరిబాబు జీవిత చరిత్ర తెలిస్తే చాలా దరిద్రమని వాపోతున్నారు. అక్కడికి ఏ ఈ ఓ వచ్చినా వారికి అమ్మాయిలను, మందు ఎరగావేసి తనకు అడ్డుగా ఉన్న వారిని తప్పించేవాడని తనకు కావాల్సిన పని చేయించుకునేవాడని పలు రకాల ఆరోపణలు.ఇలాంటి వ్యక్తి సాక్షాత్తు కమిషనర్ సత్యనారాయణ పైన కేసు పెట్టిన ఈ హరిబాబుకి ఆ డిసిలు మరలా ఇతనకి ఉద్యోగం తెప్పించాలని ఎడిసి రామచంద్ర మోహన్ చుట్టూ తిరుగుతున్నారని సమాచారం. తనపై అధికారులు అంటే వీరికి ఏమాత్రం కనీస గౌరవ మర్యాదలు లేవా అంటే చెప్పకనే చెబుతున్నది వీరి వ్యవహార శైలి. ఇన్ని ఆరోపణలు ఇంత నేర చరిత్ర ఉన్న ఈ గుర్రం హరిబాబుని 57 సంవత్సరాల వయసులో ఎందుకు ఇంకా అని ఆ ఉద్యోగం ఏదో కుర్రవాళ్ళకి ఇస్తే బాగుపడతారు కదా అని చెప్పి స్థానికులు అభిప్రాయం.

## పామూరు మండల వైసీపీలో భారీ కుదుపు జరగనుందా....?

15 రోజుల్లో భారీ మార్పులు జరుగుతాయి అంటున్న విశ్లేషకులు....?

గ్రౌండ్ లెవెల్ లో సంప్రదింపులు పూర్తి అయినట్లు సమాచారం...?

టిడిపి లోకి క్యూ కట్టనున్న యువ నేతలు, సర్పంచులు...?

టిడిపిని ఓడించడానికి పనిచేసిన వారికి అందలమా అని ఆవేదన వ్యక్తం చేస్తున్న నాయకులు....?

మారనున్న రాజకీయ ముఖచిత్రం....?



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): టిడిపి ప్రభుత్వం ఏర్పడి సుమారు నాలుగు నెలలు గడిచిన తర్వాత ఇంతవరకు గుంబనంగా ఉన్న వైసిపి లోని కొందరు నాయకులు ఫ్యాను గాలి సరిపోవడంలేదని సైకిల్ పై సవారి చేయాలని నిర?యించుకున్నట్లు మండలంలో విస్త ృతంగా ప్రచారం సాగుతుంది. ముఖ్యంగా ఎన్నికల ముందు టిడిపి నాయకత్వంతో సమాలోచనలు జరిపి చిన్నచిన్న అనివార్య కారణాలవల్ల టిడిపిలో చేర లేని నాయకులు ఇప్పుడు ముందు వరుసలో ఉన్నట్లు సమాచారం అందుతుంది. ఇప్పటికే వారికున్న పై స్థాయి నాయకుల విస్త ృత పరిచయాల తో గ్రౌండ్ లెవెల్ లో సంప్రదింపులు జరిపినట్లు వైసీపీలోని ఒక వర్గం బాహాటంగానే వ్యాఖ్యానిస్తున్నారు. మండలంలోని సుమారు 5 మంది సర్పంచులు ఇద్దరు యువ నేతలు జెండా మార్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది. తెలుగుదేశం అధిష్టానం గేట్లు తీస్తే పామూరు మండలంలో ఎక్కువ భాగం వైసీపీ ఖాళీ అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తో పలువురు నాయకులు టిడిపిలోకి చేర్చుకోమని పై స్థాయి నాయకుల వద్ద నుంచి ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం అందుతుంది. డాక్టర్ ఉగ్ర ఆలోచన ఎలా ఉండబోతుందోనని టిడిపి శ్రేణులు ఉత్కంఠంగా ఎదురుచూస్తున్నాయి.

**టిడిపిని ఓడించడానికి పనిచేసిన వారికి అందలమా**

గడిచిన ఎన్నికల్లో టిడిపి ఓడిపోవాలని పనిచేసిన కొందరు వైసిపి నాయకులను టిడిపిలోకి చేర్చుకోవడం ఎంతవరకు సమంజసం అని కొందరు కూటమి నాయకులు అంటున్నారు. పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు రాకుండా ఎన్నికల తరువాత వారు రావడం ఎందుకని కొంతమంది నిలదీసే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. రానున్న 15 రోజుల్లో పామూరు మండల రాజకీయ ముఖచిత్రం మారే అవకాశం ఉన్నట్లు పట్టణంలో గుసగుసలు వినిపిస్తున్నవి. ఏం జరగబోతుందో అధికార ప్రతిపక్ష నాయకులు ఉత్కంఠంగా ఎదురుచూస్తూ ఉన్నారు.

## రజిత వాకిలి నిర్మాణానికి సోమిశెట్టి వేణు గోపాల్ రావు సహకారం



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో వెలసి ఉన్న ఆర్యవైశ్య కులదేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో దసరా నవరాత్రులు వైభవంగా జరుగుచున్నవి. ఈ సందరరేగా అమ్మవారి గరాలేయానికి అవసరమైన రజిత వాకిలి నిర్మాణానికి తన వంతు సహకారంగా 250 వెండి ఇవ్వనున్నట్లు ఆర్యవైశ్య ప్రముఖులు బియ్యం వ్యాపారి సోమిశెట్టి వేణుగోపాలరావు అన్నారు. దసరా నవరాత్రులు సందరరేగా కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. రజిత వాకిలి నిర్మాణానికి సహకారం అందించిన దాత సోమిశెట్టి వేణు ను ఆలయ చైర్మన్ ఏల్చూరి బాలకొండలరావ్, కమిటీ సభ్యులు అభినందించారు.

## టంగుటూరు పొగాకు బోర్డులో ఆత్మీయ సమ్మేళన సదస్సు!



టంగుటూరు (శుభోదయం న్యూస్) : పొగాకు కొనుగోళ్ల ముగింపు కార్యక్రమంలో భాగంగా టంగుటూరు పొగాకు బోర్డు ఏపీఎఫ్ నంబర్ - 24 ఆవరణంలో రైతుల - కంపెనీ ప్రతినిధుల - పొగాకు



బోర్డు సిబ్బంది ఆత్మీయ సదస్సు ఆదివారం జరిగింది. ఈ సందరరేగా స్థానిక పొగాకు బోర్డు వేలం నిర్వహణాధికారి ఏ శ్రీనివాసరావు మాట్లాడుతూ కోవిడ్ కారణంగా అంతర్జాతీయంగా పొగాకు నిలువలు తగ్గడం కారణంగా, అనుకున్నంత మేరకు రైతులు లాభాల బాటపట్టారని, కానీ రాబోవు ఏడాది ఆ పరిస్థితులు ఉండకపోవచ్చు అన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. కనుక బోర్డు నిబంధన మేరకు పొగాకు పంట సాగు చేస్తూ, ప్రత్యమ్నాయ పంటల వైపు ద ృష్టి సారించాలని ఆయన సూచించారు. భారత పొగాకు బోర్డు సభ్యులు పొద



వరప్రసాద రావు మాట్లాడుతూ జింబాబ్వే, బ్రెజిల్, తైవాన్ తదితర దేశాలలో తక్కువ పంట పండిన కారణంగా మనకు ఎక్కువ ఎగుమతులు జరిగాయని, తద్వారా రైతులకు ధరలు వచ్చాయన్నారు. రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు శ్రీమతి దగ్గుమాటి పురందేశ్వరి చొరవతో, బ్యార్నీకి 40 వేల నుండి 50 వేల వరకు పెనాల్టీ లేకుండా చేయడంలో ఆమె ఎంతో క ృషి చేశారని, ఈ సందరరేగా ఆమెకు ధన్యవాదాలు తెలియచేస్తున్నామన్నారు. పొగాకు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు పోతుల నరసింహారావు మాట్లాడుతూ, పొగాకు నారుమడులలో జాగ్రత్తలు వహించి మేలైన పొగాకు నారును ఎంచుకోవాలని, సి టి ఆర్ ఐ వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు పాటించాలన్నారు. తదనంతరం రైతులకు, రైతు సంఘం నాయకులకు, పొగాకు కంపెనీల ప్రతినిధులకు, బోర్డు సిబ్బందికి ప్రత్యేకంగా సన్మానించి మెమెంటోలు అందజేయడం జరిగింది.

## పాఠశాలలో విద్యార్థులకు అండగా నిలిచిన...

### ఉపాధ్యాయుడు అంగడి లోకేష్...





తుగ్గలి, అక్టోబర్ 7 (శుభోదయం న్యూస్ ): మండలం పరిధిలోనే మామిల్లకుంట గ్రామానికి నిర్వహిస్తున్నారు. మండల కేంద్రమైన తుగ్గలి లోనే జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో గతంలో ఫిజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహించారు. ఆ పాఠశాలలో ఆయన తండ్రి రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు అంగడి నాగభూషణం విద్యను అభ్యసించారు. అలాగే ఉపాధ్యాయుడు అంగడి లోకేష్ కూడా అదే పాఠశాలలో విద్యను అభ్యసించి అక్కడే స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయునిగా విధులు కూడా నిర్వహించారు. తుగ్గలి జడ్పీ పాఠశాలలో ఉపాధ్యాయుడు అంగడి లోకేష్, ఆయన తండ్రి రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు అంగడి నాగభూషణం కూడా విద్యను అభ్యసించడంతో ఆ పాఠశాలల రుణం తీర్చుకునేందుకు విద్యాభివ ృద్ధికి ఎంతో క ృషి చేశారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పేందుకు ప్రత్యేక క్లాసులు తీసుకుని విద్యార్థులకు విద్యాబోధన చేశాడు. అలాగే పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందజేయడం జరిగింది. అంతేకాక ఆ పాఠశాలలో పదవ తరగతి లో అత్యధిక మార్కులు వచ్చిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు కూడా అందించడం జరిగింది. అంతేకాక పాఠశాలకు అవసరమైన కొన్ని వస్తువులు కూడా ఆయన అందజేయడం జరిగింది. తనకు జన్మనిచ్చిన మామలకుంట గ్రామంలోనే మండల పరిషత్తు పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన క్రీడా పరికరాలు, విద్యార్థులు భోజనం చేసేందుకు ప్లేట్లు కూడా అందివ్వడం జరిగింది. ప్రస్తుతం ఆ ఉపాధ్యాయుడు క్రిష?గిరి మండలం చిట్యాల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు. ఆ పాఠశాలలో ఆ ఉపాధ్యాయుడు తల్లి అంగడి లక్ష్మమ్మ విద్యను అభ్యసించడంతో ఆ పాఠశాల రుణం తీర్చుకునేందుకు నేడు ఆ పాఠశాల విద్యార్థులకు స్టడీ మెటీరియల్ కూడా అందివ్వడం జరిగింది. దీంతో తల్లి చదివిన పాఠశాల రుణం కూడా ఉపాధ్యాయుడు అంగడి లోకేష్ తీర్చుకోవడం జరిగింది. ఇలా విద్యార్థులు అంటే ఆ ఉపాధ్యాయునికి ఎంతో ప్రేమ అని పలువురు ప్రజలు పేర్కొంటున్నారు.

## ఐదవ రోజు శ్రీ కనకదుర్గ అమ్మవారి అవతారం శ్రీ మహా చండీ దేవి దర్శించికున్న బొండా ఉమా



విజయవాడ (శుభోదయం న్యూస్ )వెస్ట్ రిపోర్టర్ : శరన్నవరాత్రి మహోత్సవములలో శ్రీకనకదుర్గమ్మవారు "శ్రీ మహాచండీ దేవి" గా దర్శనమిచ్చిన అమ్మవారిని సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వర రావు, కుటుంబ సమేతంగా వెళ్లి అమ్మవారిని దర్శించుకుని రాష్ట్ర ప్రజలు నియోజకవర్గ ప్రజలు అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకోవడం జరిగినది. శ్రీకనకదుర్గమ్మవారు శ్రీ మహాచండీ దేవి గా దర్శనమిస్తారు అని, నేడు అమ్మవారిని ఎర్రటి వస్త్రాలతో, ఆభరణాలతో అలంకరించి సింహ వాహనాన్ని అమరుస్తారు అని, ఈరోజున అమ్మవారు సింహం భుజములపై భీషణంగా కూర్చొని తన ఎనిమిది చేతుల యందు వివిధ రకాల ఆయుధాలను దరించి, రాక్షస సంహారం గావించి లోక కళ్యాణం జరిపించిన దివ్యమైన రూపంతో భక్తులకు సాక్షాత్కరిస్తుంది. పంచమి పర్వదినం రోజున చండీ పారాయణం, చండీ యాగం చేస్తారు అని,పులగం నైవేద్యం గా సమర్పిస్తారు,ఈ రోజు మహాచండీని భక్తిశ్రద్ధలతో పూజించిన వారికి దైహిక, మానసిక శక్తియుక్తులు, కీర్తి ప్రతిష'లు లభిస్తాయని భక్తులు విశ్వసిస్తారు అని. శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు శ్రీ మహా చండీ దేవి గా దర్శనమిస్తున్న విజయవాడ కనకదుర్గమ్మ ఆశీస్సులతో రాష్ట్రంలో పాడిపంటలు సమ ృద్ధిగా ఉండాలని ప్రార్థిస్తూ భక్తులకు మరియు ప్రజలు అందరికీ శ్రీ దేవీ శరన్నవరాత్రి శుభాకాంక్షలు బొండా ఉమా, మరియు బొండా సుజాత , తెలియజేశారు.

## నగరేశ్వరునికి పానిమట్టం సమర్పించిన విశ్వనాధుని మోహన్ రావు కుటుంబ సభ్యులు



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో వెలసి ఉన్న ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో ఉన్న నగరేశ్వర స్వామికి (ఈశ్వరుడు) దసరా నవరాత్రుల వేడుకల సందరరేగా పానిమట్టం (సుమారు మూడు కేజీల వెండి)



బహుకరించిన ఆర్యవైశ్య ప్రముఖులు, ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి, శ్రీ షిరిడి సాయి సిల్క్ షోరూం అధినేత విశ్వనాధుని మోహన్ రావు కుటుంబ సభ్యులు. ఈ సందరరేగా ఆలయ చైర్మన్ ఏల్చూరి



బాలకొండలరావ్, కమిటీ సభ్యులు విశ్వనాధుని మోహన్ రావు కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాం వెంకట కావ్య, శ్రీరాం సత్య ప్రవీణ్ కుమార్, శ్రీరాం హిమంత్, విశ్వనాధుని లక్ష్మీనారాయణమ్మ, విశ్వనాధుని మోహన్ రావు, ఏల్చూరి బాలకొండలరావ్, గాదంశెట్టి గురు నారాయణ, ఈనాడు గోపాల్, సేగు క ృష?య్య, గిరి, కారం శెట్టి నారాయణ, కోట అమర్ బాబు, సరాబు చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులుగా బాధ్యతలు స్వీకరణ...



తుగ్గలి, అక్టోబర్ 7( శుభోదయం న్యూస్):మండలంలోని జొన్నగిరి, పగిడిరాయి గ్రామ పంచాయతీల కార్యదర్శులుగా సోమవారము నారాయణస్వామి, రాజు నాయక్ లు బాధ్యతలు స్వీకరించారు. చిప్పగిరి మండలంలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శి నారాయణస్వామి ను జొన్నగిరికి బదిలీ చేశారు. అలాగే తుగ్గలి లో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శి రాజు నాయక్ ను పగిడిరాయి కు బదిలీ చేశారు .దీంతో వారు పంచాయతీ కార్యదర్శులుగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందరరేగా జొన్నగిరి సర్పంచ్ ఓబులేష్, గ్రామ ప్రజలు పంచాయతి కార్యదర్శి నారాయణస్వామి ను కలిసి శాలువా పూలమాలతో సత్కరించారు. ఈ సందరరేగా నారాయణస్వామి, రాజు నాయక్ లు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, ప్రజలు, రాజకీయ పార్టీల నాయకుల సహకారంతో గ్రామంలో ప్రజల కు అవసరమైన మౌలిక వసతులను ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేస్తామని తెలిపారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలు సమర్థవంతంగా అమలు చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొచ్చి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతు క ృషి చేస్తామన్నారు. అందుకు ప్రజలు, ప్రజాప్రతినిధులు ,రాజకీయ పార్టీ నాయకులు సహకారం అందించాలని కోరారు.

## శ్రీ నారాయణిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ వాసవి మాత



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి తల్లీ ఆలయంలో మూడవ తేదీ గురువారం నుంచి దసరా నవరాత్రులు వైభవంగా ప్రారంభమయ్యాయి. నవరాత్రుల వేడుకల్లో ఐదో రోజు శ్రీ నారాయణి దేవి



అలంకరణలో భక్తులకు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి తల్లి దర్శనమిచ్చారు. ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. పంచమి ఉభయ దాతలు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాల స్వీకరించారు.ఆలయ ప్రధాన అర్చకులు వేద పండితులు రాయప్రోలు తులసినాథ్,సుమంత్ లు అమ్మవారికి ప్రత్యేక అలంకరణ గావించి పూజలు నిర్వహించి భక్తులకు



తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ చైర్మన్ ఏల్చూరి బాల కొండలరావు ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు సకల సౌకర్యాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో సోమిశెట్టి వేణుగోపాలరావు దంపతులు, రాచూరి సురేష్ దంపతులు, దర్శి మస్తాన్ రావు, రాచూరి సురేష్, మెంట నరసింహారావు, జి రామారావు, మంచి కంటి సుబ్బారావు, కారం శెట్టి నారాయణ, ముప్పసాని రాఘవ, ఈనాడు గోపాల్,సరాబు చంద్ర, సేగు క ృష?య్య, మునగనూరి సుబ్బారావు, రాచమడుగు వేణు, ఉభయ దాతలు, ఆర్యవైశ్య ప్రముఖులు, ఆర్యవైశ్య మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## సత్యమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజల్లో

### ఎమ్మెల్యే కృష?ప్రసాదు శిరీష,అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పణ



నందిగామ (శుభోదయం న్యూస్ )వెస్ట్ రిపోర్టర్ : మండలంలోని అంబారుపేటలో వేంచేసియున్న శ్రీ సత్యమ్మతల్లి అమ్మవారికి మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట క ృష?ప్రసాదు, ఆయన సతీమణి శిరీష సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పట్టువస్త్రాలు సమర్పించారు. దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకొని ప్రతి ఏడాది అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది కూడా శ్రీ సత్యమ్మతల్లి అమ్మవారి దేవస్థానంలో పూజల్లో పాల్గొన్నారు. ఆలయ సంప్రదాయం ప్రకారం శాసనసభ్యులు క ృష?ప్రసాదు దంపతులను ఆహ్వానించారు. అమ్మవారిని దర్శించుకుని, వేదపండితుల శాస్త్రోక్త మంత్రోచ్ఛారణల మధ్య పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే క ృష?ప్రసాదు, ఆకాంక్షించారు. కన్నులపండువగా జరిగిన ఈ పూజా కార్యక్రమంలో భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మాక్సీజన్ లో రిఫ్రాక్టివ్ సర్జరీ అత్యాధునిక పరిజ్ఞానాన్ని ప్రారంభించిన ఉమా



విజయవాడ (శుభోదయం న్యూస్ )సెంట్రల్ రిపోర్టర్ : లబ్బీపేట లోని మ్యాక్సీ విజన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ నందు రిఫ్రాక్టివ్ సర్జరీలలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రత్యేకంగా ప్రారంభించిన సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరావు, ప్రారంభించడం జరిగినది.మ్యాక్స్ విజన్ ఐ హాస్పిటల్ అనేది ఆంధ్రప్రదేశ్లోని ప్రముఖ కంటి ఆసుపత్రుల నెట్వర్క్.కంటి సంబంధిత అన్ని రకాల సమస్యలకు అత్యాధునిక చికిత్సలు అందిస్తూ, ఈ ఆసుపత్రులు రాష్ట్రంలో కంటి సంరక్షణ రంగంలో ఒక ప్రమాణంగా నిలిచాయి అని. అనుభవజ్ఞులైన కంటి వైద్యులు ఈ హాస్పటల్ లో అత్యంత అనుభవజ్ఞులైన కంటి వైద్య నిపుణులు ఉన్నారు. వారు తమ రంగంలో అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, రోగులకు ఉత్తమమైన చికిత్స అందిస్తారు,అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఆసుపత్రులు అత్యాధునిక కంటి శస్త్రచికిత్స సాధనాలు మరియు పరికరాలతో అమర్చబడి ఉన్నాయి,ఇది రోగులకు అత్యంత ఖచ్చితమైన మరియు సురక్షితమైన చికిత్సను అందించడానికి సహాయపడుతుంది. విస్తృతమైన చికిత్సలు, మాక్సివిషన్ ఐ కేవలం కంటి శస్త్రచికిత్సలకే పరిమితం కాదు. కంటి సంబంధిత అన్ని రకాల సమస్యలకు చికిత్సలు అందిస్తుంది. ఇందులో మొటియారా కంటి శస్త్రచికిత్స, గ్లాకోమా చికిత్స, రెటీనా చికిత్స, కార్నియా చికిత్స మరియు మరిన్ని ఉన్నాయి అని. రోగి కేంద్రీక ృత సేవలు రోగి సౌకర్యం ఈ హాస్పిటల్ యొక్క ప్రధాన లక్ష్యం అని అందుకే రోగులకు అత్యంత సున్నితమైన మరియు శ్రద్ధగల సేవలు అందిస్తారు అని బొండా ఉమ, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ యాజమాన్యం పాల్గొన్నారు.

## కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు నిర్వహించాలని ఏపీ ఎన్నికల కమిషన్కు విజ్ఞప్తి



కొండపల్లి (శుభోదయం న్యూస్ )వెస్ట్ రిపోర్టర్ : మున్సిపాలిటీకి చైర్మన్, వైస్ చైర్మన్ పదవులకు త్వరగా ఎన్నికలు నిర్వహించాలని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట క ృష?ప్రసాదు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషన్కు సోమవారం విజ్ఞప్తి చేశారు. విజయవాడలోని ఏపీ స్టేట్ ఎలక్షన్ కమిషన్ కార్యాలయంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని, ఎమ్మెల్యే క ృష?ప్రసాదు, సోమవారం కలిశారు. కొండపల్లి మున్సిపాలిటీకి చైర్మన్, వైస్ చైర్మన్ పదవులకు ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల ప్రజలకు సత్వర సేవలను అందించడంలో కలుగుతున్న ఇబ్బందులను ఆమెకు వివరించారు. దీనిపై ఆమె సానుకూలంగా స్పందించి సాధ్యమైనంత త్వరగా ఎన్నికలను నిర్వహిస్తామని వెల్లడించారు. ఎన్డీఏ మహాకూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోమన్ ఐలాండ్ జెంట్స్ షోరూంను ప్రారంభించిన డాక్టర్ ఉగ్ర, పువ్వాడి, బొల్లా, ఆకుపాటి





ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని నెల్లూరు రోడ్డు నందు నూతనంగా ఏర్పాటుచేసిన రోమన్ ఐలాండ్ జెంట్స్ షో రూమ్ ను ప్రారంభించిన కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, పువ్వాడి వెంకటేశ్వర్లు, బొల్లా నరసింహారావు, ఆకుపాటి వెంకటేష్. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ షాపు నిర్వాహకులు నాణ్యమైన వస్త్రాలతో, సరసమైన ధరలతో వినియోగదారులను ఆకర్షించాలని, తద్వారా వ్యాపార అభివ ృద్ధి చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



పాపన్నపేట, (శు భోదయం న్యూస్) : మనస్తాపంతో పురుగు మందు సేవించి చికిత్స పొందుతూ ఓవ్యక్తి మ ృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కొడుపాకలో సోమవారం చోటుచేసుకుంది.స్థానిక ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు..గ్రామానికి చెందిన బూసనెల్లి విఠల్(66)గత రెండేళ్ల నుండి మద్యానికి బానిసగా మారి మద్యం మత్తులో కుటుంబీకులతో గొడవపడుతున్నాడు.ఆదివారం రాత్రి సమయంలో మద్యం త్రాగి వచ్చాడు.మద్యం మత్తులో మళ్ళీ గొడవ పడుతుండగా కుటుంబీకులు వద్దని నచ్చజెప్పారు.దీంతో మనస్తాపానికి గురైన విఠల్ అర్ధరాత్రి సమయంలో పురుగు మందు తాగి అవస్థ పడుతుండగా కుటుంబీకులు గమనించి చికిత్స నిమిత్తం మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం ఉస్మానియా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మ ృతి చెందాడు.కొడుకు శ్రీశైలం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# మూలా నక్షత్రం రోజు కోసం రెండున్నర లక్షల లడ్డూలు సిద్ధం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. సృజన



(శుభోదయం న్యూస్): విజయవాడ:స్టేట్ బ్యూరో (శుభోదయం న్యూస్):లడ్డు ప్రసాదం నాణ్యత విషయంలో రాజీ పడేది లేదని.. అత్యంత నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ అమ్మవారి లడ్డు, అన్న ప్రసాదాలను తయారు చేయడంతో పాటు భక్తుల రద్దీని ద ృష్టిలో పెట్టుకొని ఎప్పటికప్పుడు అవసరమైన లడ్డూలను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. స ృజన తెలిపారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందరరేగా విజయవాడ బ్రాహ్మణ వీధిలో నిర్వహిస్తున్న లడ్డూ ప్రసాద తయారీ కేంద్రం (లడ్డూ పోటు), అన్న ప్రసాద తయారీ కేంద్రాలను కలెక్టర్ స ృజన సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భక్తులకు అత్యంత ప్రీతిపాత్రమైన అమ్మవారి లడ్డు ప్రసాదాల తయారీలో అత్యంత నాణ్యత ప్రమాణాలను పాటించేలా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రసాదం తయారీకి విజయ నెయ్యిని వాడుతున్నట్లు తెలిపారు. ఎప్పటికప్పుడు శాంపిల్స్ ను పరీక్షలు నిమిత్తం ల్యాబ్ కు పంపడం జరుగుతోందని, ఫలితాలను నమోదుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.లడ్డు పోటు,అన్న ప్రసాద తయారీకి వినియోగించే ముడి సరుకులు, ద్రవ్యాలను పరిశీలించడం జరిగిందన్నారు. ఫుడ్ సేఫ్టీ ఎస్వోపీ ప్రకారం ధ్రువీకరించిన మేరకు నాణ్యమైన ముడి సరుకులను వినియోగిస్తున్నారని, తయారీ విధానంలో జాగ్రత్తలు పాటిస్తున్నారన్నారు. నవరాత్రి ఉత్సవాలలో



ఇప్పటివరకు ప్రతిరోజు 60 నుంచి 70 వేల వరకు లడ్డూలను విక్రయిస్తున్నట్లు వివరించారు. మొత్తంగా నవరాత్రి ఉత్సవాలలో 25 లక్షల లడ్డూలు విక్రయించే అవకాశం ఉందన్నారు. మూలా నక్షత్రం సందరరేగా భక్తుల సంఖ్య అసాధారణ స్థాయిలో ఉంటుందన్నారు. అదే సమయంలో లడ్డు ప్రసాదానికి కూడా డిమాండ్ పెరుగుతుందని, దీన్ని ద ృష్టిలో పెట్టుకొని రెండున్నర నుంచి మూడు లక్షల లడ్డూలను సిద్ధం చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అవసరమైతే ప్రసాద విక్రయ కేంద్రాలను అప్పటికప్పుడు పెంచేందుకు దేవస్థానం సిబ్బంది సిద్ధంగా ఉన్నారని వివరించారు. ఇప్పటికే కనకదుర్గ నగర్ తో పాటు రైల్వే స్టేషన్, బస్టాండ్, భవాని ఘాట్లలో కూడా ప్రసాద విక్రయ కేంద్రాలు ఉన్నాయని భక్తులు ఆయా కేంద్రాల్లో కూడా కొనుగోలు చేయవచ్చునన్నారు. లడ్డూలు ఎక్కువ కాలం నిలువ ఉండేలా అత్యంత నాణ్యత కలిగిన శనగపిండి, పంచదార, నూనె, నెయ్యి, జీడిపప్పు, కిస్మిస్, యాలకుల పొడి వాడుతున్నట్లుగా గమనించారు. అత్యంత పరిశుభ్ర వాతావరణంలో ఈ లడ్డు ప్రసాదం తయారు అవుతోందని వివరించారు. లడ్డు తయారీ కేంద్రాల నుంచి ఇతర ప్రాంతాల లడ్డు విక్రయ కేంద్రాలకు రవాణా చేసే సమయంలో రవాణా వాహనాలకు ఎదురవుతున్న ట్రాఫిక్ ఇబ్బందులను చక్క దిద్దాలని పోలీస్ అధికారులకు సూచించామన్నారు. అన్న ప్రసాదం విషయంలోనూ నాణ్యతకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నట్లు వివరించారు. రోజుకు 25 వేల మందికి అన్నప్రసాద వితరణ చేస్తున్నట్లు తెలిపారు. కట్టె పొంగలి, పులిహోర, దద్యోజనం కూడా భక్తులకు అందిస్తున్నట్లు తెలిపారు. అన్న ప్రసాదంపై భక్తులు అత్యంత సంత ృప్తి వ్యక్తం చేస్తున్నట్లు వివరించారు.మూలా నక్షత్రం రోజు జగన్మాత సరస్వతి దేవిగా దర్శనం ఇస్తారు. మన పురాణ గ్రంథాల ప్రకారం అలంకారాలలో ఈ అలంకారానికి ఒక విశిష్టమైన గుర్తింపు ఉంది. సర్వ విద్యలకు అనుష్టాన దేవత అయిన సరస్వతి రూపాన్ని దర్శించేందుకు భక్తులు ప్రాధాన్యత ఇస్తారని, సరస్వతి దేవి రూపంలో ఉన్న జగన్మాతను దర్శించుకుంటే సర్వవిద్యాపారంగతులు అవుతారనే అచంచలమైన విశ్వాసంతో భారీ సంఖ్యలో వచ్చే భక్తులకు అవసరమైన ఏర్పాట్లు అన్ని ఇప్పటికే చేశామన్నారు. ప్రధానంగా ట్రాఫిక్ నియంత్రణ, క్యూలైన్ల క్రమబద్ధీకరణ, అన్నదానం కేంద్రాలలో ఏర్పాట్లు, మంచినీరు, మజ్జిగ, పసిపిల్లలకు వేడి పాలు వంటి అవసరాలతో పాటు అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. లడ్డు పోటు, అన్న ప్రసాద తయారీ కేంద్రాల తనిఖీలలో కలెక్టర్ వెంట ఆలయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎల్. రమ, ఏ.ఈ.ఓ. పి. చంద్రశేఖర్,సూపరింటెండెంట్ వై. హేమదుర్గ, సిబ్బంది కే. సీతారామయ్య, జగన్నాథరావు, ఆదినారాయణ, ఎ.కే.డి. క ృష? తదితరులు ఉన్నారు.

## మంగంపేట్ గ్రామ నూతన ముదిరాజ్ సంఘం కమిటీ ఏర్పాటు



జిన్నారం(శుభోదయం న్యూస్ ):ఈరోజు మంగంపెట్ గ్రామ ముదిరాజ్ సంఘం నూతన కమిటి నీ ఏర్పాటు చేయడం జరిగింది. అధ్యక్షులు ఎగుల వెంకటేష్ ముదిరాజ్,ఉపాధ్యక్షులు చింతలచెర్వు బిక్షపతి ముదిరాజ్,ప్రధాన కార్యదర్శి ఆకుల ఆంజనేయులు ముదిరాజ్,క్యాషియర్ అబ్బుగారి రాములు ముదిరాజ్, సలహా దారులుగా సంఘం లోని పెద్దమనుషులు అందరిని కలుపుకుంటూ నూతన కార్యవర్గం ఎన్నిక చేసుకోవడం జరిగింది.

## సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలోని బిజెపి మహా మెంబర్షిప్ డ్రైవ్



పటాన్చెరు:(శుభోదయం న్యూస్ ):సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో సంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి ఆధ్వర్యంలో సదాశివపేట పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్ అధ్యక్షతన మహా మెంబర్షిప్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జోనల్ టు ఇంచార్జ్ అవినీకాంత్ పాండే రావడం జరిగింది. శరన్న నవరాత్రుల సందరరేగా దుర్గామాత అమ్మవారి ఆశీస్సులు అందుకున్న బిజెపి నాయకులు ఈ కార్యక్రమంలో రాజేశ్వర్ రావు దేశ్ పాండే, జిల్లా ప్రధాన కార్యదర్శి కోల్కూర్ రాజశేఖర్ రెడ్డి, మాణిక్ రావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తోట చంద్రశేఖర్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు మోహన్ రెడ్డి, బీజేవైఎం పార్లమెంట్ కో కన్వీనర్ ఆదిత్య కరణం,మండల ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, శ్రీకాంత్, కిసాన్ మోచా పట్టణ అధ్యక్షులు శివలింగం,పట్టణ దళిత మోర్చా అధ్యక్షులు అంబాల శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు రాధా రాజేష్, బీజేవైఎం కార్యకర్తలు రోహిత్, సాకేత్, సాయి,మరియు వివిధ మండలాధ్యక్షులు వివిధ ముత్యాల అధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్యులు బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత మండపాల్లో రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి దంపతుల ప్రత్యేక పూజలు



జిన్నారం:(శుభోదయం న్యూస్ ):దేవీ నవరాత్రి ఉత్సవాలు బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఆదివారం రాత్రి వెంకటరెడ్డి నగర్ మరియు లక్ష్మీ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాలను రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి చల్లని చూపులతో సమస్త ప్రజలు సుఖ:సంతోషాలతో ఉండాలని వరప్రసాద్ రెడ్డి ఆకాంక్షించారు. ఉత్సవాల్లో పాల్గొన్న వరప్రసాద్ రెడ్డి దంపతులను నిర్వాహకులు షాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ జయమ్మ-రమణయ్య, యువజన నాయకులు వెంకీ, సాయి, మధు,రన్జన్, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## జై భారత్ హనుమాన్ అకాడ ప్రారంభించిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్





రామగుండం:(శుభోదయం న్యూస్ ): స్థానిక జై భారత్ హనుమాన్ అకాడ,వస్తాద్ లు మచ్చ శంకర్,యం డి జాఫర్ ఆధ్వర్యంలో గత 37 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారు ఈ సందరరేగా జై భారత్ హనుమాన్ అకాడ కు ముఖ్యఅతిథిగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ గారు మరియు వారితో పాటు 29వ డివిజన్ కార్పొరేటర్ మహంకాళి స్వామి,కాల్వ లింగ స్వామి, హాజరై అకాడ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అకాడ కెప్టెన్లు సమ్మయ్య,శ్రీనివాస్, విశ్వాస్,దామోదర్, శ్రీనివాస్,రాజలింగు,రమేష్,నవీన్,క్రాంతి,బర్ల మల్లయ్య,గౌరేశ్,సందీప్ 50 మంది శిక్షార్థులు,పాతిపల్లి ఎల్లయ్య,యుగేందర్, సింహాచలం,మాలెం మధు, తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడండి!

### పాలస్తీ నా (గాజా) పై ఇజ్రాయిల్ సాగిస్తున్న దాడులను ఆపాలి

### సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ




రామగుండం:(శుభోదయం న్యూస్ ): పాలస్తీనా,(గాజ) పై మారణ హోమం మొదలై అక్టోబర్.07. నాటికి సంవత్సరమైన సందరరేగా దేశవ్యాప్త, ప్రపంచవ్యాప్త జరుగుతున్న నిరసన కార్యక్రమం లో భాగంగా సీ పీ ఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో గోదావరిఖని పైలాన్ చౌరస్తా వద్ద నల్ల జండాలతో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీ పీ ఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ. జిల్లా కార్యదర్శి కే రాజన్న, ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ క ృష? లు మాట్లాడుతూ మధ్య ఆసియాలో పాలాస్తినా పై ఇజ్రాయిల్ అక్టోబర్. 07,2023. నుండి యుద్ధాన్ని కొనసాగిస్తున్నది. అక్టోబర్. 07 -2024 నాటికి సంవత్సరం పూర్తవుతుంది.ఈ యుద్ధంలో ఇప్పటికే 50 వేల మంది ప్రజలు చనిపోయారు. పిల్లలు ,స్త్రీలు లక్ష్యంగా చేసి గాజా ప్రాంతాన్ని స్మశాన భూమిగా మార్చిందనీ. పాలాస్తినా కు మద్దతు నిస్తున్న సిరియా, ఇరాన్, ఎమెన్, లెబనాన్ తదితర దేశాలపై దాడులను కొనసాగిస్తున్నది .అంతర్జాతీయ న్యాయ సూత్రాలను %ఖచీూ% తీర్మానాలను అమలు చేయని ఇజ్రాయిల్ పై ఏ చర్యలు తీసుకొని ఇజ్రాయిల్ పై పాలస్తినా దాడులను ఖండించిన ఐక్యరాజ్యసమితి భద్రత మండలి ఆత్మరక్షణ కోసం హమాస్, హిస్బుల్లా దాడులను మాత్రం ఖండిస్తుంది.%ఖచీూ% భద్రతామండలి అగ్రరాజ్యాల జేబు సంస్థలుగా మారింది. ఈ స్థితిలో పాలాస్థినపై చేస్తున్న దాడులను ఆపాలనీ ,యుద్ధ విరమణ పాటించాలనీ ,అమెరికా , ఇజ్రాయిల్ యుధోన్మాద చర్యలను ఆపాలని కోరుతూ అక్టోబర్. 7, 2024 సోమవారం రోజున ప్రపంచవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా ప్రగతిశీల శక్తులు, సంస్థలు, లెఫ్ట్ పార్టీలు గా నిరసన దినం చేపట్టాలని నిర?యించడం జరిగింది. పశ్చిమ ఆసియా లో కమ్ముకున్న యుద్ధమేఘాలు, వర్ధమాన వెనుకబడిన దేశాలపై తీవ్ర ప్రభావం కలిగించనున్నాయి. ఎగుమతులు దిగుమతుల విషయంలోనే కాకుండా, చమురుధరలు, విపరీతంగా పెరిగి సామాన్యులపై, పెను భారంగా పరిణమించ నున్నాయి.ఉక్రెయిన్,రష్యా,యుద్ధం విషయంలో ఇరు దేశాలు సంయమనం పాటించాలని,శాంతి సందేశం ఇచ్చిన మోడీ,ఇజ్రాయిల్, గాజా (పాలస్తీనా)లెబనాన్ పై దాడి,అమెరికా సిరియా,పై చేసిన దాడిని ఖండించకుండా మౌన వ్రతం పాటించటం వెనక ఉద్దేశాలు ఏమున్నా,అమెరికా ప్రపంచ పెత్తనాన్ని,సామ్రాజ్య వాద వైఖరిని ఖండించాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో సీ పీ ఐ (ఎం ఎల్)న్యూ డెమోక్రసీ నాయకులు ఈ నరేష్, బి అశోక్, చిలుక శంకర్, కే మల్లేష్,మేరుగు చంద్రయ్య, కే లింగమూర్తి, ఎడ్ల రవికుమార్,సమ్మెట తిరుపతి, కే ఎల్లయ్య, ఈ మంగ,ఎస్ సీ బాబు, టీ రాజా కొమరయ్య, ఆర్ రాయమల్లు, నర్సయ్య, కాంపెల్లి మల్లేష్, శ్రీకాంత్, టీ సంపత్. తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఓబీసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిడుగు కృష? ఆధ్వర్యంలో మెంబర్షిప్ డ్రైవ్



గోదావరిఖని టౌన్: (శుభోదయం న్యూస్ ):భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు జేపి నడ్డా పిలుపు మేరకు రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి ఆదేశానుసారం భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిడుగు కృష? ఆధ్వర్యంలో గోదావరిఖని మెయిన్ చౌరస్తాలో మెంబర్షిప్ డ్రైవ్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగుండం నియోజకవర్గం శ్రీమతి కందుల సంధ్యారాణి అలాగే బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేర్గు హనుమంత్ గౌడ్ హాజరై మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉండడంతో దేశంలో ఎలాంటి అల్లర్లు గాని ,బాంబు బ్లాస్టింగ్లు గానీ జరుగకుండ భారతదేశాన్ని ప్రపంచ దేశాలముందు అగ్రగామి దేశంగా నిలబెట్టడం జరిగింది అన్నారు. అలాగే ఇప్పటికే ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా బిజెపి పార్టీ అవతరించిందని అన్నారు.రామగుండం నియోజకవర్గం లో ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో ఏ విధంగా అయితే పూజలు చేస్తామో అంతే భక్తితో భారతీయ జనతా పార్టీ సభ్యత్వాన్ని స్వీకరించాలని వారు పేర్కొన్నారు.. అంతే కాకుండా మహిళలందరూ బతుకమ్మల సంబరాల్లో మునిగితేలుతున్నారని అక్కడ కూడా అంతే భక్తితో నమో నరేంద్ర మోడీ కి మద్దతుగా సభ్యత్వం చేయాలని వారిని కోరారు..ఈ యొక్క సభ్యత్వం డ్రైవ్ మూడు రోజులు స్థానిక చౌరస్తాలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిడుగు కృష? ఆధ్వర్యంలో కొనసాగుతుందని పేర్కొన్నారు తప్పకుండా చౌరస్తాకు వచ్చి భారతీయ జనతా పార్టీ సభ్యత్వాన్ని స్వీకరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యత్వం జిల్లా ఇన్చార్జి క్యాతం వెంకటరమణ. ఎస్సీ మోర్చా ఇంచార్జి జక్కుల నరహరి జనగామ మండల అధ్యక్షులు గుండెబోయిన భూమయ్య. గోపగాని నవీన్ గౌడ్. కొమ్ము గట్టయ్య. కోడూరి రమేష్ కొండపర్తి సంజీవ్. అందె రాజకుమార్. మామిడి వీరేశం. బుంగ మహేష్. జక్కుల ప్రవీణ్. మచ్చ విశ్వాస్. మాదాసి సుధాకర్. దివిటి శ్రీనివాస్ విశ్వనాథ్ కుంభాల రాజు. జక్కుల పద్మ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులందరికీ తక్షణమే వేతనాలు చెల్లించాలి

### ప్రతి కాంట్రాక్ట్ కార్మికునికి 5000/- లాభాల వాటా చెల్లించాలి

### కార్మిక సంఘం అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్





గోదావరిఖని టౌన్: (శుభోదయం న్యూస్ ): సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరికీ దసరా పండగ సమీపిస్తున్న నేపథ్యంలో బిల్లులతో సంబంధం లేకుండా తక్షణమే వేతనాలు చెల్లించాలని తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.సోమవారం నాడు ఓసి పి త్రి ఫేస్ టు లోని కాంట్రాక్ట్ కార్మికుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ బిల్లులతో సంబంధం లేకుండా తక్షణమే వేతనాలు చెల్లించాలని,ఇటీవల నిర?యించిన లాభాల వాటా చెల్లింపు కాంట్రాక్ట్ కార్మికులందరికీ ఎటువంటి జాప్యం లేకుండా చెల్లించాలని డిమాండ్ చేశారు.సింగరేణి యాజమాన్యం అంచనా ప్రకారం సుమారు 27 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు ఉన్నట్లుగా తేలిందని వీరందరికీ గత ఆర్థిక సంవత్సరంలో 100 మాస్టర్లు అంతకన్నా ఎక్కువ ఉన్నవారికి 5000/- చొప్పున లాభాల వాటా ఈనెల 7వ తేదీన కాంట్రాక్ట్ కార్మికుల ఖాతాలలో జమ చేయాలని నిర?యించిన దాని ప్రకారం అమలు చేయాలని కోరారు.ఈ సమావేశంలో యూనియన్ నాయకులు రాసకట్ల భాస్కర్ కమటం సందీప్ శ్రీకాంత్ బూడిద మహేందర్. పాషా తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం

### జిల్లాస్థాయి విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు భూక్యా సాయిరాం నాయక్ వినతి



రామగుండం: (శుభోదయం న్యూస్ ):రామగుండం నియోజకవర్గం లోని ,గిరిజనుల కోసం,గోదావరిఖని, పట్టణ ప్రాంతంలో, గిరిజన కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేసి, గిరిజన పండుగలకు, ఫంక్షన్లకు, మీటింగ్ లకు ఉపయోగపడే విధంగా, గిరిజన కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని జిల్లాస్థాయి విజిలెన్స్ మోనిటరింగ్ సభ్యులు భూక్యా సాయిరాం నాయక్ గౌరవ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. అందుకు కలెక్టర్ గారు సానుకూలత వ్యక్తం చేసినారు.

# ఘనంగా అన్నదానం





పాపన్నపేట,(శుభోదయం న్యూస్ ):పాపన్నపేటలో యువసేన యూత్,గ్రామప్రజల సహకారంతో నీలాగైనీ దుర్గామాత మండపం ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాతగా గ్రామ మాజీ సర్పంచ్ గురుమూర్తి గౌడ్ సహకారం అందించారు. గ్రామప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకున్నారు. అర్చకులు నవీన్ శర్మ ప్రత్యేక పూజలు చేశారు.

## సింగరేణి కార్మికుల లాభాల వాటా బోనస్ చెక్కుల పంపిణీలో పాల్గొన్న రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్



గోదావరిఖని టౌన్:(శుభోదయం న్యూస్ ):ఈ మేరకు హైదరాబాద్ లోని మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజా భవన్ లో జరిగిన సింగరేణి కార్మికులకు 33 శాతం లాభాల బోనస్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,



పొన్నం ప్రభాకర్ గౌడ్ తదితరులున్నారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సింగరేణి సంస్థ సాధించిన లాభాలలో కార్మికులకు 33% దసరా సందరరేగా లాభాల బోనస్ పంపిణీ చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కార్మికులకు వెన్నుదన్నుగా ఉంటుందన్నారు. వారికి సమస్యలు పరిష్కరించడంలో ముందున్నదని అన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేసిన కాంట్రాక్టు కార్మికుల విషయంలో ఇప్పుడున్న రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి వారికి లాభాల బోనస్ గా 5, 000 చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ విషయంలో గత కొద్ది నెలలుగా సింగరేణి యాజమాన్యంతో చర్చలు జరిపిన అనంతరం కార్మికుల శ్రేయస్సు కోసం పూర్తిస్థాయిలో సహకారం అందించమన్నారు. ఇందుకోసం సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ తో పాటు ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్ తో పలుమార్లు చర్చలు జరిపినట్లు పేర్కొన్నారు. అనంతరం కార్మికుల శ్రేయస్సు కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అదేవిధంగా అధికారంలోకి వచ్చిన కొద్ది సమయంలోనే రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందన్నారు. తద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో సింగరేణి సంస్థ అధికారులతో పాటు రాష్ట్ర మినిమం వేజ్ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్ తోపాటు కార్మిక నేతలు ఉన్నారు.

## కులం పేరుతో తిట్టి,దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేయించండి

### నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు శ్రీ వడ్డేపల్లి రామ్ చందర్ గారికి వినతి



రామగుండం:(శుభోదయం న్యూస్ ):గోదావరిఖని పట్టణంలోని వివిధ ఎస్సీ కులాల,పై జరుగుతున్న దాడులను కుల,దూషణల,ను నివారించేందుకు ఎస్సీ ఎస్టీ కులాల వారిని తిట్టి,దాడులు చేస్తున్న వారిని తక్షణమే అరెస్టు చేయించి బాధితులకు అండగా నిలవాలని కోరుతూ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు శ్రీవడ్డేపల్లి,రాంచందర్ గారిని కలిసి విజ్ఞప్తి చేశారు.ఎన్ టి పి సి జ్యోతిభవన్ లో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ,రాష్ట్ర నాయకత్వం లో శ్రీ వడ్డేపల్లి రామచందర్ గారిని కలిసి దళిత కులాల పై జరుగుతున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు, గోదావరిఖని పట్టణంలోని కానిస్టేబుల్ శ్రీ ఆర్నకొండ సదానందం గారు సింగరేణి ఎస్టేట్ ఆఫీసర్ శ్రీ,సాంబశివరావు కులం పేరుతో తిట్టి ఇంట్లోకి వెళ్ళనివ్వకుండా గోడ అడ్డం పెట్టించిన వాటిపై ఫిర్యాదు చేశారు శ్రీ, కోరే శంకర్ గారిని కులం పేరుతో తిట్టి, చెప్పులతో కొట్టిన విషయం కూడా శ్రీ, కోరే శంకర్ గారు,నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు శ్రీ,వడ్డే పల్లి రామచందర్ గారికి ఫిర్యాదు చేశారు, పెద్దపల్లి మండలం దొంగ తుర్తి, గ్రామానికి చెందిన చెందిన శ్రీ,భూ పల్లి ప్రసాద్ గారిని, కూడా కులం పేరుతో దూషించిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని శ్రీ,భూపెల్లి ప్రసాద్ గారు,నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యుల,దృష్టికి తీసుకువచ్చారు, గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో కొంతమంది పోలీస్ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నిర్లక్ష్యం కాబడుతున్నాయని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులకు ఫిర్యాదు చేశారు, జిల్లాకు సంబంధించిన అనేక దళితుల,సమస్యలను కూడా శ్రీ వడ్డేపల్లి రామ్ చందర్ గారి దృష్టికి తీసుకువచ్చారు, అనేక సమస్యలపై అధికారులతో మాట్లాడుతానని నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు శ్రీ వడ్డేపల్లి రామచందర్ గారు సానుకూలంగా స్పందించారు, ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, కురుమ పల్లి మాజీ సర్పంచ్, శ్రీ,మామిడిపల్లి బాపయ్య గారు, సీనియర్ జర్నలిస్టు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు శ్రీ బొంకూరి మధుగారు జాతీయ కార్యదర్శి శ్రీ, కొంకటి లక్ష్మణ్,గారు, సింగరేణి ఎస్సీ ఎస్టీ వెలాేరే అసోసియేషన్ కేంద్ర కమిటీ అధ్యక్షులు, శ్రీ,యాట ఓదెలు గారు, సీనియర్ నాయకులు శ్రీ పంగ,రాజయ్య, గారు, బాధితులు శ్రీ ఆర్నకొండ సదానందం గారు, శ్రీ,కోరే, శంకర్ గారు, శ్రీ, భూపెల్లి,ప్రసాద్ గారు,తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఐసి ఏజెంట్స్ ని మద్దతు కోరిన ఎమ్మెల్సీ అభ్యర్థి పోకల నాగయ్య



గోదావరిఖని టౌన్:(శుభోదయం న్యూస్ ): ఎవరో వస్తారని ఏదోచేస్తారని ఎదురుచూసి మోసపోయే కన్నా తమ సమస్యలను తామే పరిష్కరించుకుంటే పోలే అని, పట్టభద్రుల పక్షాన తాను నిలబడి ప్రతి సమస్యపై పోరాడడానికి సిద్ధమని పట్టభద్రుల ఎమ్మెల్సీ భరిలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న తెలంగాణ లెక్చరర్స్ ఫోరమ్ రాష్ట్ర కన్వీనర్ పోకల నాగయ్య అన్నారు. ఈ సందర్భంగా మాటాడుతూ...ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తాను పోటీ చేస్తున్నానని, తనకు మద్దతు తెలిపాలని ఎల్ఐసి ఏజెంట్ల బృందాన్ని కోరారు.తనకు ఉద్యోగ, నిరుద్యోగ పట్టభద్రుల పక్షాన నిలబడి, సమస్యల సాధనకై ప్రభుత్వంతో పోరాడటానికి, అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, తనని అందరించి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఎమ్మెల్సీ గా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ లెక్చరర్స్ ఫోరమ్ నాయకులు గుప్తా, పావని శ్రీనివాస్, పానుగంటి కేశవరెడ్డి, పత్తి రాజిరెడ్డి, ఆవుల రాజేష్ యాదవ్, కండే రవీందర్, ఎల్ఐసి ఏజెంట్లు పాల్గొన్నారు.

## కందుకూరులో 7,8 తేది రోజులు నీటికి అంతరాయం ు కమిషనర్ అనూష



కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):కందుకూరు మున్సిపాలిటీ పరిధిలో ఈనెల 7, 8. తేదీలు అనగా సోమవారం సాయంత్రం, మంగళవారం రెండు రోజుల పాటు మంచినీటికి అంతరాయం కలుగుతుందని మున్సిపల్ కమిషనర్ కొర్రపాటి అనూష తెలిపారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ కందుకూరు పురపాలక సంఘం పరిధిలోని ఎస్ ఎస్ ట్యాంక్ నందు ఏరియేషన్ ప్లాంట్ వద్ద గేట్లు మార్చడం జరుగుతుందని దాని వలన కందుకూరులో ఈనెల 7వ తేదీ, 8వ తేదీ అనగా సోమవారం సాయంత్రం, మంగళవారం రెండు రోజులపాటు మంచినీటికి అంతరాయం కలుగుతుందని పురపాలక ప్రజలు సహకరించాలని ఆమె కోరారు.

## మున్సిపల్ కమిషనర్ కి ధన్యవాదాలు తెలిపిన ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ కాలనీవాసులు




కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్): కందుకూరు ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ కాలనీలో గత వర్షాల కారణంగా ఖాళీ స్థలాలలో పిచ్చి మొక్కలు రహదారి వెంబడి విపరీతంగా పెరిగి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఈ విషయాన్ని వాట్సాప్ ద్వారా మున్సిపల్ కమిషనర్ కు తెలియపరచిన వెంటనే మున్సిపల్ కమిషనర్ అనూష మున్సిపల్ సిబ్బందిని పంపించి, ఆ పిచ్చి మొక్కలను తొలగించి, శుభ్రపరిచారు ఆ ప్రాంతంలో నివాసం ఉంటున్న ఉపాధ్యాయులు పి.మురళీకృష? మున్సిపల్ కమిషనర్ అనూషకు, మున్సిపల్ సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు.

## గుడుంబా స్థావరాలపై రేగొండ పోలీసుల మెరుపు దాడి ...



రేగొండ, (శుభోదయం న్యూస్) రేగొండ మండల కేంద్రంలో పై అధికారుల ఆదేశాల మేరకు ఈరోజు రేగొండ ఎస్సై సందీప్ కుమార్ మరియు ప్రొభిషనర్ ఎస్సై దివ్య, హేమ మరియు రేగొండ పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో బాగిర్తి పేట గ్రామంలో రైడ్ చేయగా 20 లీటర్ల గుడుంబా దొరికినది. వారి యొక్క పేర్లు శ్రీపతి సాంబలక్ష్మి, శ్రీపతి సురేష్, పెండల సమ్మయ్య, పరిదల సీత. పై వ్యక్తులపై రేగొండ ఎస్సై సందీప్ కుమార్ కేసు నమోదు చేసి మండలంలో ఇలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు ఎవరైనా పాల్పడితే వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ నాగమణి తదిరులు పాల్గొన్నారు

## అధిక సంఖ్యలో పాల్గొనాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఇప్పకాయల నర్సయ్య పేర్కొన్నారు. బీటీ, రోడ్ల శంకుస్థాపనకు విచ్చేస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్తన్న...



రేగొండ, (శుభోదయం న్యూస్ ):రేగొండ,గోరికొత్తపల్లి ఉమ్మడి మండలాల సంబంధించిన బిటి రోడ్ల శంకుస్థాపనకు విచ్చేయుచున్న మన ప్రియతమ నాయకుడు అభివృద్ధి ప్రదాత, భూపాలపల్లి శాసన సభ సభ్యులు,గౌరవనీయులు గండ్ర సత్యనారాయణ రావు చేతులమీదుగా రేపు మధ్యాహ్నం 1-00 గంటలకు జగ్గయ్యపేట నుండి శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి గుట్ట వరకు బిటి రోడ్డు శంకుస్థాపన.అలాగే 1-30 గంటలకు తిరుమలగిరి నుండి వెంకటేశ్వర స్వామి గుట్ట వరకు బిటి రోడ్డు శంకుస్థాపన. 2-00 గంటలకు కొత్తపల్లి (బీ) నుండి పాండవుల గుట్టల వరకు బిటీ రోడ్డు శంకుస్థాపన. 2-30 గంటలకు రావులపల్లె (టీ) నుండి పాండవుల గుట్ట వరకు బిటి రోడ్డు శంకుస్థాపన కలదు కావున కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గ్రామ కమిటీ అధ్యక్షులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కిసాన్ సెల్, మహిళా విభాగం, అన్ని విభాగాల మండల అధ్యక్షులు, విచ్చేసి ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని మండల పార్టీ అధ్యక్షులు ఇప్పకాయల నర్సయ్య పేర్కొన్నారు

## ఇజ్రాయిల్ సాగిస్తున్న అమానుష యుద్ధాన్ని ఆపండి! భారత ప్రభుత్వం ప్రపంచ శాంతి చర్చలకు ప్రయత్నించాలి!!



టంగుటూరు(శుభోదయం న్యూస్ ):నేడు ఇజ్రాయిల్ సాగిస్తున్న యుద్ధం రెండు దేశాల మధ్య జరుగుతున్నది కాదని, పాలస్తీనా భూభాగాన్ని దౌర్జన్యంగా ఆక్రమించేందుకు అమెరికన్ సామ్రాజ్యవాదుల అండదండలతో ఇజ్రాయిల్ సాగిస్తున్న అమానుషయుద్ధమని, వామపక్ష నాయకులు అన్నారు. ఈ సందరరేగా వామపక్షాల ఆధ్వర్యంలో సోమవారం టంగుటూరులో భారీ ర్యాలీ జరిగింది. తదనంతరం బొమ్మల సెంటర్లో జరిగిన సభలో వక్తలు మాట్లాడుతూ, గత ఏడాది అక్టోబర్ 7వ తేదీన యుద్ధం ప్రారంభమైందని హమాస్ సంస్థను నిర్వీర్యం చేసే లక్ష్యంతో యుద్ధాన్ని ప్రారంభిస్తున్నానని చెప్పిన ఇజ్రాయిల్, వేలాది మంది ప్రాణాలు తీస్తూ ప్రపంచ యుద్ధాన్ని ఉసిగొల్పుతోందన్నారు. ఇప్పటికె పాలస్తీనా భూభాగంలో చాలా భూభాగం ధ్వంసం అయిందన్నారు. ఇదిలా ఉండగా ఒకప్పుడు అలీనా విధానానికి నాయకత్వం వహించిన భారత ప్రభుత్వం తన సంప్రదాయానికి వ్యతిరేకంగా నేడు పాలస్తీనాపై యుద్ధానికి ఉసిగొల్పడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా భారత ప్రభుత్వం ప్రపంచ శాంతి చర్చలకు ప్రయత్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ, న్యూ డెమోక్రసీ నాయకులు కంకణాల ఆంజనేయులు, టి రాము, వి మోజెస్, మస్తాన్, టీ ప్రభాకర్, వెంకట్రావు, నాగరాజు ఆయా పార్టీ శ్రేణులు పాల్గొనడం జరిగింది.

# ఊటుకూరులో భక్తిశ్రద్ధలతో నాగల ప్రతిష్ట పూజలో పాల్గొన్న మాజీ మంత్రి ఉష శ్రీ చరణ్



శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్): పరిగి మండల పరిధిలోని ఊటుకూరు గ్రామంలో సోమవారం అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నాగుల ప్రతిష' మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి,శ్రీ సత్యసాయి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షురాలు పెనుకొండ నియోజకవర్గం ఇన్ చార్జ్ కే.వి. ఉషాశ్రీచరణ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్డీవో దృష్టికి ఎస్సీ మహిళల సమస్యలు



సిద్ధవటం, అక్టోబర్ 7 (శుభోదయం న్యూస్) : మండల పరిధి లేని మాధవరం వన్ గ్రామపంచాయతీ ఎస్ కే ఆర్ నగర్ గ్రామానికి చెందిన ఎస్సీ మహిళలు భూముల సమస్యలను కడప ఆర్డీవో కలవర్తి నాని ద ృష్టికి సోమవారం తీసుకెళ్లారు ఈ సందరరేగా 937 సర్వే నంబర్లు భూములు సాగు చేసుకోమని గతంలో 2003 సంవత్సరంలో కమిటీలో కూడా 75 ఎకరాల భూమి ఎస్సీలకు కేటాయించారని ఇటీవల జరిగిన రెవెన్యూ ఫారెస్ట్ సంబంధించి భూములు సర్వేలలో మా భూములు కోల్పోకుండా ఎస్సీలకు న్యాయం చేయాలని సోమవారం జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ డే లో అలాగే ఆర్డీవో కల్వర్తి నాని కి ఒక వినతి పత్రాన్ని సమర్పించామన్నారు అదేవిధంగా సోమవారం సిద్ధవటం తాసిల్దార్ కు కూడా ఒక వినతి పత్రాన్ని సమర్పించామని వారు తెలిపారు ఈ సందరరేగా దళిత మహిళలు మాట్లాడుతూ పెద్దపల్లి రెవిన్యూ సర్వేనెంబర్ 937 మాకు సాగు చేసుకోమన్నారు కొంతమంది మాకు భూములు చెందకుండా మాకు తెలియకుండానే వెనుకల గోతులతోబుతున్నారన్నారు కనీసం కూటమి ప్రభుత్వంలోనైనా దళితులకు న్యాయం చేయాలని దళిత మహిళలు ఆర్డీవోకు మొరపెట్టుకున్నారు పెద్దపల్లి గ్రామ రెవెన్యూ పొలంలో ఎస్ కే ఆర్ నగర్ మహిళలకు 1147 సర్వేనెంబర్ నుంచి 1162 సర్వే నెంబర్ వరకు గతంలో సబ్ డివిజన్ జరిగిందని వారు ఆర్డీవో ద ృష్టికి తీసుకెళ్లారు దాదాపు 154 ఎకరాల భూమిని చదును చేసి ఎస్సీ కుటుంబాలకు సిద్ధంగా ఉంచామన్నారు ఈ విషయమై సంబంధిత అధికారులు చొరవ తీసుకొని ఎస్సీల కు త్వరలో భూముల పంపిణీ చేసే కార్యక్రమం ఏర్పాటు చేయాలని వారు అధికారులను మొరపెట్టుకున్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య అధికార ప్రతినిధి గంజి సుబ్బారాయుడు, కార్యనిర్వాహణ కార్యదర్శి చల పాతి చంద్ర, మాజీ సర్పంచ్ గాలి ఓబులయ్య, చెన్నయ్య, అయ్యవారయ్య, మరికొందరు దళిత దళితులు పాల్గొన్నారు.

# ఎంపీ బికె పార్థసారథిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్డిఓ



శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్ ): హిందూపురం పార్లమెంటు సభ్యులు బి కే పార్థసారథిని స్థానిక ఆర్డిఓ టి ఆనంద్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం పెనుకొండ పట్టణం లోని హిందూపురం పార్లమెంటు సభ్యుల కార్యాలయం నందు హిందూపురం పార్లమెంటు సభ్యులు బి కే పార్థసారథిని పెనుకొండ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ టి. ఆనంద్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

# ద్వారకాతిరుమలను పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తాం: ఎమ్మెల్యే మద్దిపాటి



గోపాలపురం నియోజకవర్గం, (శుభోదయం న్యూస్): ద్వారకాతిరుమల మండలానికి పరిశ్రమలు తీసుకొచ్చి పారిశ్రామికంగా అభివ ృద్ధి చేస్తాం తద్వారా నిరుద్యోగులకు ఉపాధి. కల్పిస్తాం. దీంతో రాబోయే రోజుల్లో మండల రూపురేఖలు మారిపోతాయని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు. ద్వారకాతిరుమల మండల సర్వ సభ్య సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై వివిధ శాఖల పురోగతిపై మండల శాఖ అధికారులతో సమీక్షించారు.



ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ద్వారకాతిరుమల మండలం అభివ ృద్ధి పరంగా వెనుకబడి ఉందన్నారు. అధికారుల సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తుందని చెప్పారు. ఒక పని చేయాలని ఎమ్మెల్యేగా చెప్పాను అంటే తప్పని సరిగా అమలు చేయాల్సిన బాధ్యత అధికారులు తీసుకోవాలని అన్నారు. క్లిష్ట పరిస్థితిలో గోపాలపురం నియోజకవర్గానికి రూ.21కోట్లు నిధులు రాబట్టానని పేర్కొన్నారు. అన్ని నియోజకవర్గాలతో పోల్చుకుంటే గోపాలపురం అభివ ృద్ధిలో ముందజలో ఉందన్నారు. రానున్న రోజుల్లో మండలాన్ని ఆధ్యాత్మికంగా, టెంపుల్ టూరిజాన్ని అభివ ృద్ధి చేయడానికి ఒక ప్రణాళికతో ముందుకు వెళ్తానన్నారు. విద్యారంగంలో వినూత్న మార్పులు తీసుకొచ్చి చదువుతో పాటు క్రీడలను ప్రోత్సాహిస్తూ అన్ని విధాలా ప్రగతి సాధిస్తామని చెప్పారు. సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సాహించాలన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. -కార్యక్రమంలో ఎంపీపీ బొండాడ మోహిని, జడ్పీటీసీ సభ్యుడు సామ్యూల్, ఎంపీడీవో పివివి ప్రకాష్, తహశీల్దారు జె.వి.సుబ్బారావు, , మలిపెద్ది వెంకటేశ్వరరావు, మొగతడకల శ్రీనివాసరావు, పోలిన శ్రీను, ఇమ్మడి రత్నాజీ,మట్టపర్తి రూపేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మందిపాల్ దళితవాడలో నీటి కష్టాలు... త్రాగునీటి కోసం అల్లాడుతున్న ఎస్సి కాలనీ వసులు...



చౌడాపూర్, (శుభోదయం న్యూస్): చౌడాపూర్ మండల పరిధిలోని మందిపల్ గ్రామంలో ఎస్సీ కాలనీలో ఉన్న బోరులో సర్వీస్ అయిపోయిన మోటర్లు,స్టాటర్లు, కేబుల్ వైర్లు వేస్తూ అడిగిన రోజు మాత్రమే మోటర్ ను తూతూ మంత్రంగా వేస్తారు. ఆ మరుసటి రోజు మళ్ళీ నడవదు.ఎస్సీ కాలనీ యువకులు గ్రామపంచాయతీ కార్యదర్శిని మళ్లీ మోటార్ గురించి అడిగితే గ్రామపంచాయతీలో నిధులు లేవు అని గత రెండు నెలల నుంచి చెప్తూ ఉన్నరు.మిషన్ భగీరథ నీరు సరిగ్గా అందకపోవడంతో నీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆ గ్రామ యువకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా పై అధికారులు స్పందించి కొత్త మోటారు స్టాటరు వేయించగలరని వేడుకుంటున్నారు.ఈ విషయాన్ని శ్రీను,శివ కుమార్, అశోక్,శివ,మహిళలు,పంచాయతీ కార్యదర్శి ద ృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లిన పట్టించుకోడం లేదని కాలనీ వాసులు తెలిపారు.ఇట్టి విషయం పైన పై అధికారులు స్పందించి త్రాగు నీటి సమస్య పరిష్కారం చెయ్యాలని కాలనీవాసులు అధికారులను కోరారు.

## ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు సాయం చేసి.....

మానవత్వాన్ని చాటుకున్న సిఐ ఖాజావలి



కనిగిరి ఆశించార్జ్, (శుభోదయం న్యూస్):కనిగిరి మాచవరం వద్ద కడప జిల్లా పొద్దుటూరు వాస్తవ్యులు కారు బోల్తా పడి తీవ్ర గాయాలతో ఉన్న సమాచారం అందుకున్న సిఐ ఖాజావలి, ఎస్సై శ్రీరామ్ పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. కారులో ఓ మహిళ చిన్న పాప ఉండటంతో బోల్తా పడిన కారును స్థానిక సహాయంతో సిఐ ఖాజావలి కారును ఎత్తి క్షతగాత్రులను కాపాడటం జరిగింది. ఈ క్రమంలో సీఐ ఖాజావలి కుడి చేతికి గాయం అయింది. సిఐ కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు పొందారు. క్షతగాత్రులను కాపాడి తన చేతికి గాయమైన లెక్కచేయకుండా సురక్షితంగా వారిని కాపాడటంతో స్థానికులు సిఐ చేసిన మానవత్వానికి హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నూతన మున్సిపల్ చైర్మెన్ ను కలిసిన అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు



ఎల్లారెడ్డి, (శుభోదయం న్యూస్ ): అంబేద్కర్ యువజన సంఘం ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్ బిట్ల సురేందర్ ఆధ్వర్యంలో మున్సిపల్ నూతన చైర్మన్ గా ఎన్నికైన శ్రీ పద్మ శ్రీకాంత్ గారిని కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. అదేవిధంగా స్థానిక ఎల్లారెడ్డి లో ఎస్సీ ఫంక్షన్ హాల్ విషయమై ప్రస్తావించగా ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అట్కరి బబ్లు, ఎల్లారెడ్డి డివిజన్ అధ్యక్షుడు మర్లు సాయిబాబు, డివిజన్ ఉపాధ్యక్షుడు డాక్టర్ దత్తు, మర్ల సాయిలు మండల అధ్యక్షుడు మేతరి అమ ృత రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కొంగటి సంజీవులు, మండల ఉపాధ్యక్షుడు పద్మారావు, కార్యదర్శులు కుసుల కంటి సాయిలు, కోశాధికారి కర్రోల్ల మొగులయ్య, ఎర్రోళ్ల ఎర్రబాబు, జగక ృష? తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించాలి - అధికారులను ఆదేశించిన మంత్రి సవితమ్మ



శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్):ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ అధికారుల సోమవారం పట్టణంలో మీ సబ్ కలెక్టర్ రంగనంలోని భువన విజయం సమావేశ భవనము నందు మంత్రి ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఆర్డీవో ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి అర్జీలను మంత్రి స్వీకరించారు. కొన్ని సమస్యలను మంత్రి అక్కడికక్కడే పరిష్కరించారు. ప్రజా సమస్యల పరిష్కారవేదికలో వచ్చే సమస్యల కు వెంటనే పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులకు మంత్రి సవితమ్మ ఆదేశించారు.ఈ సందరరేగా పెనుకొండ నియోజకవర్గం లోని మండలాల లోని వివిధ గ్రామాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల అర్జీలను మంత్రిస్వీక రించారు.



అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వారి ఫిర్యాదులను క్షుణ?ంగా పరిశీలించారు.కుటుంబ కలహాలు,భూ-ఆస్థి వివాదాలు, రేషన్ కార్డులో పింఛన్లు త్రాగునీరు హౌసింగ్ విద్యుత్ తదితర సమస్యలపై ఫిర్యాదుదారులు మంత్రి సవితమ్మ తో విన్నవించుకున్నారు. మంత్రి సవితమ్మ ఓపికగా వారి సమస్యలు విన్నారు. ఇందులో ప్రధానంగా గత ప్రభుత్వ హయాంలో తమ భూములను వైసీపీ నాయకులు దౌర్జన్యంతో ఆక్రమించారని పలువురు మంత్రి ద్రుష్టికి తీసుకొచ్చారు. ఎన్నో ఏళ్ల నుంచి తాము సాగులో ఉన్నప్పటికీ ఆన్ లైన్ లో నుంచి తొలగించి వైసీపీ నాయకులు తమ పేర్లు నమోదు చేసుకున్నారని మంత్రి ముందు వాపోయారు. తమ భూములు తమకు దక్కేలా చూడాలని విన్నవించారు. పింఛన్లు పొందేందుకు అర్హత ఉన్నప్పటికీ తమకు ఇవ్వడంలేదని కొందరు గతంలో వచ్చే పింఛన్లను తొలగించారని మరికొందరు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రేషన్ కార్డుల విషయంలో కూడా ఇలాంటి ఫిర్యాదులే వచ్చాయి. వీటిపై కనీసం ఇప్పుడైనా తమకు న్యాయం చేయాలని పలువురు వినతులు అందజేశారు. సమస్యలనుపరిశీలించి వెంటనే చర్యలు తీసుకొని న్యాయం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఫిర్యాదుదారుల నుండి మొత్తం 410 ఫిర్యాదులు అందినట్లు తెలిపారుప్రతీ సోమవారం జరిగే "“ప్రజా సమస్యల పరిష్కార వేదిక” కార్యక్రమంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజలు వారి సమస్యలు స్వేఛగా విన్నవించుకోవచ్చునని, వాటిపై అధికారులతో విచారణ జరిపి ప్రజలకు న్యాయం చేస్తామని తెలిపారు ఇక నుంచి ప్రతి మండలంలోనూ గ్రీవెన్స్ నిర్వహిస్తామని ప్రజలు వారి మండలానికి వచ్చినప్పుడు సమస్యలు చెప్పుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఆనంద్ కుమార్ ,డిఎస్పీ వెంకటేశ్వర్లు,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, తహసిల్దార్ శ్రీధర్, ఏపీఎం రవిచంద్ర రాజు వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను వినియోగించుకోండి : కె.అమలకుమారి



నరసరావుపేట: (శుభోదయం న్యూస్): ప్రక ృతి వ్యవసాయ ఉత్పత్తులు ఆహారానికి ఎంతో రుచి కరంగాను,ఆరోగ్యానికి ఎంతో మేలు కారంగాను ఉంటాయని, డిపియం కె.అమల కుమారి తెలిరాజేశారు. ప్రజలందరూ ఈ అవకాశం సద్వినియోగం చేసుకోని ఆరోగ్యకరమైన ఆహారం తినాలని తెలియజేశారు.అదేవిధంగా ప్రతి సోమవారం కలెక్టర్ కార్యాలయం దగ్గర జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక వద్ద స్టాల్ ఏర్పాటు చేసి అనేక రకాల ప్రక ృతి వ్యవసాయఉత్పత్తులు స్టాల్ లో అందుబాటులో ఉంచడం జరుగుతుంది. ప్రజలందరు ఈ చక్కని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అమల కుమారి తెలియజేశారు.. అలాగే మహిళా మార్ట్ లోను రైతుబజార్ లోను ప్రక ృతి వ్యవసాయ ఉత్పత్తులు అందుబాటులో ఉంటున్నాయని వారు తెలియజేయడం జరిగింది. కాబట్టి ప్రజలందరూ కూడా చక్కని అవకాశాన్ని ఉపయోగించుకొని మంచి ఆహారం తిని ఆరోగ్యాన్ని ఆనందాన్ని పొందుకోవాలని డిపియం కె.అమల కుమారి పిలుపునిచ్చారు. అలాగే రైతులు ఈ విధంగా స్టాల్స్ ఏర్పాటు చేసి అందరికి ఆరోగ్యకరమైన ఉత్పత్తులు అందజేయడానికి ముందుకు వస్తున్నారు. గనుక వారిని ప్రోత్సహించి ప్రక ృతి వ్యవసాయ ఉత్పత్తులు కొనుగోలు చేసి మీరందరూ మంచి ఆరోగ్యం సొంతం చేసుకోవాలని తెలియజేశారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 104 వినతులు : జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు



నరసరావుపేట, (శుభోదయం న్యూస్): ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ( పీజిఆర్ఎస్ ) కు వచ్చే ప్రతీ ఫిర్యాదు పరిష్కారం కావాలని జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ లతో కలిసి ప్రజల నుండి వినతులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. జిల్లాలోని సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన 104 మంది అర్జీదారులు తమ వినతులను జిల్లా కలెక్టర్, ఇతర అధికారులకు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కారం అవుతాయానే నమ్మకంతో నలుమూల ప్రాంతాల నుంచి అర్జీదారులు ఇక్కడకి వస్తుంటారని అన్నారు. అటువంటి వారి సమస్యలను సావధానంగా విని, సత్వర పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమస్యకు నాణ్యమైన పరిష్కారం చూపాలని, ఆ పరిష్కారంతో అర్జీదారు సంత ృప్తి చెందాలని సూచించారు.ఇందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పరిష్కారం చూపాలని ఉద్బోదించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్, ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జగన్మాత అలంకార వైభవం





రెంటచింతల(శుభోదయం న్యూస్): మహా బలవంతులైన అసురులను సంహరించి, సర్వలోకాలకు మహోపకారం చేయాలనే ప్రధాన సంకల్పంతో అవతరించిన జగధాత్రిని స్మరించుకుంటూ, ఆమె వైభవాన్ని కీర్తిస్తూ జరుగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అఖిలాండేశ్వరి అలంకార వైభవంతో అలరారుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం దుర్గా మాత మండపాల్లో అమ్మవారు సంతాన లక్ష్మి, శ్రీ మహా చండి అలంకారంలో దర్శనమిచ్చారు. కన్యకా పరమేశ్వరి ఆలయం, చౌడేశ్వరి ఆలయం, జంక్షన్లోని కనకదుర్గ ఆలయాల్లో మంగళ వాయిద్యాల నడుమ అర్చకుల వేద మంత్రాలు పఠనం చేస్తుండగా దేవి శక్తి ఉద్దీపన అయ్యేలా ప్రత్యేక పూజలు, హోమాలు జరిగాయి. మహిళలు లలితా సహస్రనామ పారాయణం పఠించగా, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఆయా ఆలయాల్లో ఆగమ సంప్రదాయానికి అనుగుణంగా అమ్మవారు అలంక ృతురాలై భక్తుల పూజలు అందుకుంది. కన్యకా పరమేశ్వరి ఆలయంలో కొలువుదీరిన అమ్మవారు సంతాన లక్ష్మి అలంకరణతో శోభిల్లగా భక్తజనులు శ్రీ చక్రరాధన, విశేష పూజలు జరిపారు. చౌడేశ్వరి ఆలయంలో శ్రీ మహా చండి అలంకారంలో భక్తులను అనుగ్రహించారు. త్రిశక్తి స్వరూపిణిగా ఉదవేంచిన శ్రీ మహా చండి అనుగ్రహం వలన విద్య, కీర్తి, సంపదలు లభించి కోరిన కోరికలు సత్వరమే లభిస్తాయన్నది భక్తజనుల నమ్మకం.

## గ్రామాల్లో మౌలికవసతులకు పెద్దఎత్తున నిధులు: ప్రత్తిపాటి

## వంకాయలపాడులో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి ప్రత్తిపాటి శంకుస్థాపన



యడ్లపాడు, (శుభోదయం న్యూస్ ), అక్టోబర్ 07: కూటమి ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, గ్రామాల్లో మౌలిక వస తుల అభివ ృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నట్లు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. గ్రామాల్లో అవసరమైన రోడ్లు, డ్రైన్లతో పాటు అనే క విధాల అభివ ృద్ధి పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చొరవ, సంకల్పంతో నిధులు అందిస్తున్నారన్నారు. యడ్లపాడు మండలం వంకాయలపాడులో సీసీ రహదారులు, డ్రైనేజీల నిర్మాణానికి ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సోమవారం శంకుస్థాపన చేశారు. అభివ ృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని ఆయన ఆవిష్కరించారు. రూ.16 లక్షలతో గ్రామంలో సీసీ రహదారులు, డ్రైనేజీలు నిర్మించనున్నారు. ఈ సందరరేగా మాట్లాడిన ఆయన చిలకలూరిపేట ఎప్పుడు అభివ ృద్ధి జరిగినా అది తెలుగుదేశం పార్టీ హయాంలోనే కావడం, ఎమ్మెల్యేగా ఆ పనులకు తానే శంకుస్థాపనలు చేయడం, ప్రారంభించడం ఎంతో సంతోషం , సంత ృప్తిని ఇస్తుంది అన్నారు.

## జిల్లా, మండల అధికారులకు
## వినతి పత్రం సమర్పించిన దళిత రైతు కుటుంబాల మహిళలు



సిద్ధవటం, అక్టోబర్7, (శుభోదయం న్యూస్): సిద్ధవటం మండలం మాధవరం మేజర్ గ్రామపంచాయతీ ఎస్ కే ఆర్ నగర్ చెందిన దళిత రైతు కుటుంబాలకు చెందిన మహిళలు సర్వే నెంబర్ 937 నందు మాకు సాగుభూమికి అసైన్ కమిటీలో కూడా 75 ఎకరాల భూమి మాకు కేటాయించారని ఇటీవల జరిగిన రెవెన్యూ ఫారెస్ట్ శాఖ సంబంధించిన భూములు సర్వేలలో మా భూములు పోకుండా మాకు న్యాయం చేయాలని



సోమవారం జిల్లా కలెక్టర్ లో తోడి శివ శంకర్ ఆర్డీవో కలవర్తి నాని  మండల తాసిల్దార్ మురాద్వావలీ కలిసి వినతిపత్రం ఇచ్చారు ఈ సందరరేగా దళిత రైతులు మాట్లాడుతూ పెద్దపల్లి రెవిన్యూ సర్వే నెంబర్ 937 నందు మాకు సాగు భూమికి 75ఎకరాలు భూమి మాకు కేటాయించి మాకు సాగు చేసుకోమని అధికారులు నిర?యించిన కొంతమంది తరచూ మా భూములు మాకు చందకుండా అడ్డుపడుతున్నారని మా దళిత రైతు కుటుంబాలపై మాకు భూములు తప్పకుండా విష ప్రచారాలు చేస్తూ అడ్డుకుంటున్నారని మా రైతు కుటుంబాలపై దయ చూపి మాకు న్యాయం చేయాలని అధికారులకు వినతిపత్రం సమర్పించారు మండల తాసిల్దార్ మాట్లాడుతూ మీ భూములు మీకు వచ్చే విధంగా పై అధికారులతో మాట్లాడి మీకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు కొన్ని సంవత్సరాలుగా మేము ఉపాధి హామీ పనులకు వెళ్లి జీవనోపాధి పొందుతున్నామని మాకు ఎటువంటి పెద్దల సంపాదించిన ఆస్తి కూడా లేదని అసైన్ కమిటీలో పాసైన భూములు మాకు మంజూరు చేయాలని దళితులు ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య అధికార ప్రతినిధి గంజి సుబ్బరాయుడు పార్లమెంట్ వాణిజ్య కార్య నిర్వహణ కార్యదర్శి ఎన్నారై చంద్ర, మాజీ సర్పంచ్ గాలి ఓబయ్య దళిత రైతు కుటుంబాల మహిళలు పాల్గొన్నారు.

# తృటిలో తప్పిన ప్రమాదం



సిద్ధవటం, అక్టోబర్6, (శుభోదయం న్యూస్): సిద్ధవటం బద్వేలు ప్రధాన రహదారి మండల కేంద్రమైన సిద్ధవటం దిగువపేటలో ఆటో కార్మికుడు జంగాలపల్లి నుండి మండల కేంద్రమైన సిద్దోటంకు ప్రయాణికులు ఎక్కించుకొని వస్తుండగా మార్గమధ్యమైన దిగువపేటలో కల్వర్టు వద్ద ఆటో పెను ప్రమాదం తప్పిందని ఆటో డ్రైవర్ సుబ్బయ్య ఆవేదన వ్యక్తం చేశారు ఈ విషయం తెలుసుకున్న రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ ఆర్ టి యు సభ్యులు ఆ ప్రాంతానికి చేరుకుని ఆటోను పక్కకు తీసి ప్రయాణికులను సురక్షితంగా వేరే ఆటోలో తరలించారు ఈ సందరరేగా ఆటో అసోసియేషన్స్ ప్రధాన కార్యదర్శి శివ ప్రసాద్ మాట్లాడుతూ దిగువపేట ప్రధాన రహదారి వద్ద కల్వర్టు కుంగి పోయిందని దీనివల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తక్షణమే రోడ్లు భవనాల శాఖ అధికారులు స్పందించి యుద్ధ ప్రాథమిక దిశగా పనులు చేపట్టాలని తెలియజేశారు ఆర్ అండ్ బి ఏ ఈ గంగిరెడ్డిని వివరణ కోరగా దెబ్బతిన్న కల్వర్టు ప్రాంతాన్ని పరిశీలిస్తామని ఆటో కార్మికులకు ప్రయాణికులకు ఎటువంటి సమస్య లేకుండా ఆ ప్రాంతంలో పనులు చేపడతామని అన్నారు.

# సిద్ధవటం మండల అభివృద్ధి అధికారిగా పదవి బాధ్యతలు చేపట్టిన ఫణి రాజకుమారి



సిద్ధవటం, అక్టోబర్6,(శుభోదయం న్యూస్): సిద్ధవటం మండల అభివ ృద్ధి అధికారిగా విధులు నిర్వహిస్తున్న జవహర్ బాబు గాలివీడు మండడానికి బదిలీ కావడంతో అన్నమయ్య జిల్లా రాజంపేట మండల అభివ ృద్ధి అధికారిగా విధులు నిర్వహిస్తున్న రాజకుమారి సిద్ధవటం మండలానికి బదిలీ కావడంతో సోమవారం బాధ్యతలు స్వీకరించారు ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామపంచాయతీలో సమస్యలపై క ృషి చేస్తానని ముఖ్యంగా త్రాగునీటి సమస్య ఎక్కడైనా ఉంటే మా ద ృష్టికి తీసుకురావాలని గ్రామపంచాయతీలో ఉన్న పంచాయతీ కార్యదర్శులు ప్రజా సమస్యలు తెలుసుకొని సమస్యలు పరిష్కరించాలని ఆమె సూచించారు.

# టంగుటూరులో శ్రీ పోలేరమ్మ తల్లి దేవి నవరాత్రి ఉత్సవాలు!



టంగుటూరు (శుభోదయం న్యూస్) : టంగుటూరు లోని శ్రీ పోలేరమ్మ తల్లి దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దేవి నవరాత్రుల అమ్మవారి అలంకరణలు - కార్యక్రమాల గురించి నిర్వాహకులు సోమవారం తెలియజేయడం జరిగింది. ఈనెల 8వ తేదీ మంగళవారం శ్రీ మహాలక్ష్మి దేవి అలంకరణలు పూజలు, 9వ తేదీ బుధవారం శ్రీ సరస్వతి దేవి అలంకరణ పూజలు, 10వ తేదీ గురువారం శ్రీ దుర్గా దేవి (దుర్గాష్టమి)



అలంకరణ పూజలు, 11వ తేదీ శుక్రవారం శ్రీ మహిషాసుర మర్దినీ దేవి అలంకరణ పూజలు, 12వ తేదీ శనివారం శ్రీ రాజరాజేశ్వరీ దేవి (విజయదశమి) అలంకరణ పూజలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. అదేవిధంగా ప్రతిరోజు రాత్రి 7 గంటల నుండి 9 గంటల వరకు టంగుటూరు గ్రామానికి చెందిన భక్త బ



ృందం వారిచే లలితా సహస్రనామ పారాయణం జరుగుతుందన్నారు. కనుక విరివిగా భక్తులంతా పాల్గొని ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని,10వ తేదీ గురువారం మధ్యాహ్నం అమ్మవారి సన్నిధిలో భారీ అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. కనుక పుర ప్రజలంతా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా ఆలయ కమిటీ తెలియజేసింది.

# ప్రజల సమస్యల అర్జీల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి

## ప్రజలు ప్రమాదాలకు గురికాకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశం



సింగరాయకొండ, (శుభోదయం న్యూస్): సింగరాయకొండ గ్రామం పంచాయితీ లో ట్రంక్ రోడ్డు విస్తరణకి నోచుకోక పోవడం పై రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మండల కార్యాలయాల సముదాయం లో నిర్వహించిన ప్రజా సమస్యల అర్జీల స్వీకరణ కార్యక్రమం ముగిసిన అనంతరం ఆయన ట్రంక్ రోడ్డు పై పర్యటించి రోడ్డు పరిస్థితి ప్రజల బాధలు, ఎదురవుతున్న ప్రమాదాలు సమస్యల గురించి ఆరా తీశారు. ప్రభుత్వం ప్రజల సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు అభివ ృద్ధి ప్రధానంగా పనిచేస్తుందని ఇప్పటి కైన అధికారులు మానవతా ద ృష్టితో స్పందించి ప్రజలు విలువైన ప్రాణాలు కాపాడెందుకు ట్రంక్ రోడ్డు విస్తరణ,మరమ్మత్తులు, గోతులు పూడ్చడం వంటి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందరరేగా మంత్రి పోలీస్ అధికారులతో మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణ వాహన రాక పోకలు, వాహనాలు నిలిపే ప్రదేశాలని గుర్తించి సింగరాయకొండ ట్రంక్ రోడ్డు,



రైల్వే రోడ్డు పై ట్రాఫిక్ నియంత్రణ కి ఇబ్బంది లేకుండా చర్యల తీసుకోవాలని,పోలీస్ స్టేషన్ ఎదురు, రైల్వే స్టేషన్ ముఖద్వారం ప్రాంతం సుందరంగా అందేవిధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ఆదేశించారు.మంత్రి వెంట అధికారులు, ఎన్ డి ఎ శ్రేణులు, నాయకులు పాల్గొన్నారు.

## అర్జీల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న - మంత్రి డోల



టంగుటూరు (శుభోదయం న్యూస్) : సింగరాయకొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన అర్జీల స్వీకరణ కార్యక్రమంలో, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి సోమవారం పాల్గొనడం జరిగింది. ఈ సందరరేగా స్థానిక అర్జీదారుల నుండి తానే స్వయంగా అర్జీలను



స్వీకరించి, సత్వరమే పరిష్కరిస్తామని అర్జీదారులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, వారి సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# సిపటిసి -5 క్యాంప్ ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల, కందుకూరు నందు జరుగుచున్న సందరరేగా క్యాంప్ ప్రారంభం



కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):ఈ ప్రోగ్రాంలో భాగంగా ఎన్.సి.సి క్యాడేట్లు ఎలా నడుచుకోవాలి ఎటువంటి క్రమశిక్షణ పాటించాలి అనే దాని గురించి ప్రారంభకులు లెఫ్టినెంట్ కల్నల్




వి.మోహన్ స్నేహపూర్వక ప్రసంగంలోవివరించారు.  అలాగే వారికి సంబంధించిన వివిధ అంశాలు, ఫిజికల్ ట్రైనింగ్, ఫైరింగ్, డ్రిల్ మొదలగు అంశాల యందు ట్రైనింగు ఈ పది రోజుల లో జరగనున్నది ఏ.ఓ.సత్యనారాయణ మరియు సబ్ మేజర్ పుష్ప రాజ్ వివరించారు.అలాగే క్యాడెట్లు కు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా అన్ని సౌకర్యాలు ను కల్పించిన ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీ యాజమాన్యం కరస్పాండెంట్ రామయ్యకు, ఎన్.ఎన్.సి ఆఫీసర్ హిమామ్ షా ఎన్.సి.సి నిర్వాహకులు ఎస్.ఎన్.మీరావలి గారికి మరియు క్యాంప్ లో అన్ని విధాలా సహాయం చేస్తున్న ప్రకాశం ఇంజనీరింగ్ ఎన్.సి.సి క్యాడేట్స్ కి క ృతజ్ఞతలు తెలియజేశారు.

# రైల్వే అధికారుల భర్తీకి యూపీఎస్సీ పరీక్ష పాత పద్ధతిని పునరుద్ధరించిన కేంద్రం



న్యూఢిల్లీ: భారతీయ రైల్వేలో అధికారుల పోస్టుల భర్తీకి పాత పద్ధతినే అనుసరించాలని ప్రభుత్వం నిర?యించింది. కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) నిర్వహించే సివిల్ సర్వీసెస్ పరీక్ష (సీఎస్సీ), ఇంజినీరింగ్ సర్వీసెస్ పరీక్ష (ఈఎస్సీ)ల ద్వారా రైల్వే అధికారులను ఎంపిక చేయనున్నది.ఈ నిర?యానికి కేంద్ర సిబ్బంది, శిక్షణ విభాగం ఆమోదం తెలిపింది. ఐదేండ్ల క్రితం ఎనిమిది రైల్వే సేవలను ఇండియన్ రైల్వే మేనేజ్‌మెంట్ సర్వీస్ (ఐఆర్ఎంఎస్)లో విలీనం చేసిన తరువాత అధికారుల పోస్టులన్నీ సీఎస్సీ పరీక్ష ద్వారానే భర్తీచేసేవారు. రైల్వేలో ప్రస్తుతం ఐఆర్ఎంఎస్‌లోని వివిధ విభాగాల్లో 225 ఖాళీలు ఉన్నాయి. సీఎస్సీ పరీక్ష ద్వారా జరిగే ఎంపికలో ఎక్కువ మంది సాంకేతికత లేని వారు భర్తీ అవుతుండటంతో సంస్థ అవసరాలు తీరడం లేదని తిరిగి పాత పద్ధతినే అనుసరించాలని రైల్వేశాఖ నిర?యించింది.